తెలుగు దినపత్రిక

ప్రభాత

jayabheridaily.com

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 01
సంచిక : 07

పేజీలు : 8
వెల : 4

మల్కాజిగిరి

బుధవారం, 19-07-2023



**విలేకర్లు కావలెను**

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com


**9391 544 889** call me


# కుటుంబాల పార్టీలే.. సొంత లాభం కోసమే పని



**న్యూఢిల్లీ, జూలై 18, (న్యూస్ పల్స్)**

బెంగళూరులో విపక్షాలు సమావేశంపై ప్రధానమంత్రి మోదీ విమర్శలు చేశారు. కాంగ్రెస్ సహా కొన్ని పార్టీలు కుటుంబాల కోసమే పని చేస్తాయని ఆరోపణలు చేశారన్నారు. అండమాన్ నికోబార్‌లో ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ ప్రారంభోత్సవంలో మాట్లాడిన మోదీ యూపీఏ పాలన, విపక్షాల భేటీలపై సెటైర్లు పేల్చారు. విపక్షాలు సొంత లాభం కోసమే పని చేస్తున్నాయని ఆరోపించారు మోదీ. 9 ఏళ్లల్లో తాము ఎంతో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. అండమాన్‌నికోబార్ దీవుల్లో ఏర్పాటు చేసిన కొత్త టెర్మినల్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇలా దేశంలోని ఏ మూలకు వెళ్లినా తాము చేసిన అభివృద్ధి కనిపిస్తుందన్నారు మోదీ. గత యూపీఏ పాలనలో అభివద్ధిని పూర్తిగా విస్మరించారని విమర్శించారు మోదీ. కొన్ని పార్టీలు కుటుంబాల కోసమే పని చేస్తుంటాయని వారిని కాపాడుకోవడమే వారి ప్రధాన లక్ష్యం అన్నారు. బెంగళూరు, పాట్నాలో విపక్షాల సమావేశాలను నేరుగా ప్రస్తావించకుండానే వారిపై ఆరోపణలు చేశారు. అభివృద్ధి కాకుండా కుటుంబాలను కాపాడుకోవడానికే కొన్ని పార్టీ పని చేస్తుంటాయని వారి తాపత్రయం కూడా అదేనని అన్నారు మోదీ. తాము మాత్రం దేశం కోసం ఆలోచిస్తూ ప్రజల అభివృద్ధి కోసం ప్రణాళికలు రచిస్తున్నామన్నారు.



# హైదరాబాద్‌కు మరో అద్భుత ప్రాజెక్ట్ ఔటర్ చుట్టూ 158 కిలోమీటర్ల మేర

**హైదరాబాద్, జూలై18, (న్యూస్ పల్స్)**

మహా నగరానికి మరో అద్భుత ప్రాజెక్ట్ రానుంది. గ్రేటర్‌లో ఉన్న లక్షలాది మంది గొంతు తడిపే వినూత్న ప్రాజెకట్‌కు హైదరాబాద్ జలమండలి శ్రీకారం చుట్టనుంది. నగరవాసుల ట్రాఫిక్ కష్టాలు తీర్చేదే ఔటర్ రింగ్ మణిహారం.. ఇప్పుడు ఈ మణిహారానికి తోడు భాగ్యనగర సిగలో మరో జలహారం సొబగులు అద్దుకోబోతోంది. ట్రాఫిక్ సమస్యలకు ఔటర్ మణిహారం చెక్ పెడితే.ఔటర్ చుట్టూ 158 కిలోమీటర్ల మేరమహా నగరానికి మరో అద్భుత ప్రాజెక్ట్ రానుంది. గ్రేటర్‌లో ఉన్న లక్షలాది మంది గొంతు తడిపే వినూత్న ప్రాజెకట్‌కు హైదరాబాద్ జలమండలి శ్రీకారం చుట్టనుంది. నగరవాసుల ట్రాఫిక్ కష్టాలు తీర్చేదే ఔటర్ రింగ్ మణిహారం.. ఇప్పుడు ఈ మణిహారానికి తోడు భాగ్యనగర సిగలో మరో జలహారం సొబగులు అద్దుకోబోతోంది. ట్రాఫిక్ సమస్యలకు ఔటర్ మణిహారం చెక్ పెడితే.. నగరంలో నీటి సమస్యలకు చెక్ పేట్టేందుకు ఈ జలహారం రూపు దిద్దుకుంటుంది. ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ 158 కిలోమీటర్ల మేర భారీ పైప్ లైన్లు.. రిజర్వాయర్లు నిర్మించి వాటి ద్వారా నగరంలోకి నీరు సప్లై చేయనుంది హైదరాబాద్ జలమండలిప్రస్తుతం కృష్ణ గోదావరి సింగూరు మంజీరా ప్రాజెక్టుల నుంచి రోజూ దాదాపు 2000 మిలియన్ లీటర్ల నీరు నగరంలోకి సప్లై అవుతోంది. అయినప్పటికీ ప్రతి రోజూ అందరికీ తగినంత నీళ్లు ఇవ్వలేని పరిస్థితి. దానికి కారణం.. నగరంలో అంతకంతకూ పెరుగుతున్న జనాభా. తగ్గిపోతున్న నీటి వనరులు. ఈ నీటి కష్టాలకు చెక్ పెట్టేలా.. 2050 నాటికి పెరిగే గ్రేటర్ జనాభాను దృష్టిలో ఉంచుకుని ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది హైదరాబాద్ జలమండలి. ప్రస్తుతం నగరానికి నీటి సరఫరా చేస్తున్న ఏదైనా ప్రాజెక్టుకు నీటి కొరత ఏర్పడితే.. ఆ సమస్యకు చెక్ పెట్టేందుకే ఈ భారీ రింగ్ మెయిన్ ప్రాజెక్టును చేపడుతున్నారు అధికారులు.అసలేంటీ ప్రాజెక్ట్? ఎలా డిజైన్ చేయబోతున్నారు? ఖర్చు ఎంతనేది చూద్దామిప్పుడు. ఓఆర్ఆర్ చుట్టూ 12 భారీ స్టోరేజ్ రిజర్వాయర్లను నిర్మించనున్నారు. వీటి నిల్వ సామర్థ్యం 120 మిలియన్ లీటర్లు ఉంటుంది. 615 కి.మీ. మేర నీటి పంపిణీ పైప్‌లైన్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.5,376 కోట్లు. ఓఆర్ఆర్ చుట్టూ 3 మీటర్ల వ్యాసార్థంతో భారీ పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ పైప్‌లైన్ కోసం ఏకంగా రూ. 550 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఓఆర్ఆర్ లోపల 18 చోట్ల రేడియల్ మెయిన్ పైప్‌లైన్లను నిర్మిస్తారు. రేడియల్ పైప్‌లైన్ కోసం రూ.250 కోట్లు ఖర్చు చేయనున్నారు.ఈ ప్రాజెకట్‌తో నగరంలో 24గంటలు నీటి సరఫరాకు అవకాశం ఉంటుంది. నగరమంతటా కృష్ణా, గోదావరి, మంజీరా, సింగూరు జలాలు విస్తరిస్తారు. ఏటా 20 టీఎంసీల నీటిని తరలించవచ్చు. ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చితే నగరంలో 24 గంటల వాటర్ సప్లై ఇవ్వొచ్చని జీహెచ్ఎంసీ భావిస్తోంది.

# రేవంత్ వర్సెస్ కేటీఆర్


**హైదరాబాద్, జూలై18, (న్యూస్ పల్స్)**

తెలంగాణలో ప్రస్తుతం కరెంట్ మంటలు పొలిటికల్ హీట్ పెంచుతున్నాడు. రేవంత్ రెడ్డి కామెంట్స్‌తో మొదలైన వ్యవహారం.. ప్రస్తుతం సవాళ్లు, ప్రతిసవాళ్లతో మాంచి జోరు మీద ఉంది. అగ్ర నేతలు మాటలు, తూటాలు పేల్చుతున్నారు. మరికొందరు అయితే యాక్షన్‌లోకి దిగి.. ఏకంగా సబ్ స్టేషన్లకు ఫీల్డ్ విజిట్ అంటూ వెళ్తున్నారు.తెలంగాణలో కరెంటు సరఫరా 24 గంటలు ఉండడం లేదని తాను నిరూపిస్తానని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సవాలు చేశారు. ఈ విషయం నిరూపించడానికి మంత్రి కేటీఆర్ ఎక్కడికి రమ్మంటే అక్కడికి తాను వస్తానని తేల్చి చెప్పారు. రాష్ట్రంలో త్రీ ఫేస్ కరెంటుపై అధికారులు నియంత్రణ పాటిస్తున్నారని, సింగిల్ ఫేజ్ కరెంటు మాత్రమే 24 గంటలు ఇస్తున్నారని చెప్పుకొచ్చారు. గాంధీ భవన్‌లో రేవంత్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.

2 లో



# నిన్న పైలెట్ రోహిత్.. ఇవాళ చీకోటి ప్రవీణ్



**హైదరాబాద్, జూలై 18, (న్యూస్ పల్స్)**

రాష్ట్రంలో ప్రైవేటు గన్మెన్ల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది.. చాలాకాలంగా ప్రవేటు సెక్యూరిటీ గార్డ్స్ ప్రైవేటు గన్మెన్ల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారిపోయింది ..ఇప్పుడు తాజాగా చికోటి ప్రవీణ్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత మరోసారి ప్రైవేట్ గన్మెన్ల పాత్రపైన పోలీస్ శాఖలు తీవ్రస్థాయిలో చర్చ జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకొని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికివై కేటగిరి భద్రతను కల్పించింది.అంతటి భద్రత కలిగిన రోహిత్ రెడ్డి సెక్యూరిటీని మిస్ యూస్ ఏ రకంగా చేశాడో మనందరికీ తెలుసు.. ఈ వార్త తెలంగాణ పోలీస్ శాఖతో పాటు తెలంగాణ ప్రభుత్వంలో కూడా తీవ్ర చర్చనీయాంశంగా మారిపోయింది. ఫోటోషూట్ కోసం వై క్యాటగిరి సెక్యూరిటీని మిస్ యూజ్ చేయడం పట్ల బహిరంగంగానే పైలెట్‌పైన విమర్శలు వ్యక్తం అయ్యాయి.రోహిత్ రెడ్డి సమాధానం చెప్పుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఆయన ఆన్సర్ ఎవరికీ సమర్థవంతంగా అనిపియ్యలేదు. ఒకవైపు పైలట్ రోహిత్ రెడ్డి ఇష్యూ మరవకముందే నిన్న లాల్ దర్వాజా బోనాల దగ్గర అత్యంత వివాదాస్పదితులైన చికోటి ప్రవీణ్ చేసిన హంగామా మరోసారి గన్మెన్ల వ్యవస్థ పరిస్థితి ఏ రకంగా ఉందో గుర్తు చేసింది. అమ్మవారి దర్శనానికి వచ్చిన చీకోటి ప్రవీణ్ తన ముగ్గురు ప్రైవేటు గన్మెన్లతో లోపటికి వెళ్ళేందుకు ప్రయత్నించారు. అక్కడే సిద్ధంగా ఉన్న హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రవీణ్‌ను

మిగతా 2 లో

# ఏపీలో అడుగుపెట్టనున్న ప్రియాంక

## కొత్త పొత్తులు సాధ్యమేనా..?

**న్యూఢిల్లీ**

కాంగ్రెస్ అగ్ర నేత ప్రియాంకా గాంధీ ఆగస్ట్ నెలలో ఏపీలో అడుగు పెట్టనున్నారు. ఏపీలో కాంగ్రెస్ ని పాతాళం నుంచి లేపే బాధ్యతలను ఆమె స్వయంగా తీసుకున్నారు అని అంటున్నారు. ముఖ్యంగా సౌత్ సేట్స్ విషయంలో రాహుల్ కంటే ప్రియాంక ఎక్కువ ఫోకస్ పెడుతున్నారు. ఆమె కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ ని విజయపథంలో నడిపించిన రికార్డుని సొంతం చేసుకున్నారు. ఇపుడు తెలంగాణా ఎన్నికల మీద ఆమె పూర్తి దృష్టిని పెడుతున్నారు. పనిలో పనిగా ఉమ్మడి ఏపీలో మరో ముక్క అయిన ఏపీ మీద కూడా టార్గెట్ చేస్తే రిజల్ట్స్ ఎంతో కొంత సానుకూలం అవుతాయని భావిస్తున్నారుట. ఇక ఏపీ విషయంలో ప్రియాంక చాలా ఆసక్తిగా ఉన్నారని అంటున్నారు.

ఆమె వైఎస్సార్ కుమార్తె వైఎస్ షర్మిలను కాంగ్రెస్‌లో చేర్చుకోవాలని చూడడం వెనక ఏపీ రాజకీయమే ఉంది అని అంటున్నారు. అదే విధంగా ఏపీలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను కూడా ఆమె గమనిస్తున్నారు అని అంటున్నారు. ఏపీలో టీడీపీ బీజేపీతో కలసి ప్రయాణం చేద్దామని చూస్తోంది. ఒకవేళ వీలు కాకుంటే కొత్త కూటమికి కట్టేందుకు కూడా బాబు ప్లాన్ బీని రెడీ చేసి పెట్టుకునా న్నారని అంటున్నారు. ప్లాన్ బీలో కమ్యూనిస్టులు కాంగ్రెస్ కూడా ఉండొచ్చు అని అంటున్నారు. ఏపీలో కాంగ్రెస్ బలం పెరిగిందీ లేనిదీ దేశంలో మారే రాజకీయ వాతావరణం బట్టే ఉంటుంది



అని అంటున్నారు. దేశంలో చూస్తే కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీయే 2014లో ఓడే నాటికి ఆ పార్టీ చేతిలో ఒకే ఒక రాష్ట్రం అధికారంలో ఉంది. అది కాస్తా 201516 నాటికి మూడు అయింది. ఈ రోజున ఏకంగా ఏడు రాష్ట్రాలలో అధికారంలో ఉంది. సౌత్ లో కర్నాటక వంటి పెద్ద స్టేట్‌ని కాంగ్రెస్ దక్కించుకుంది. ఇక తెలంగాణాలో కనుక కాంగ్రెస్ గెలిస్తే సాటి తెలుగు రాష్ట్రం ఏపీలో కూడా పరిణామాలు వేగంగా మారిపోతాయని అంటున్నారు. దాంతో ప్రియాంక కాంగ్రెస్ బలోపేతానికి పార్టీలో ఉన్న

మిగతా 2 లో



## శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి వరద ప్రవాహం

7 లో

jayabheridaily.com ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## రేవంత్ వర్సెస్ కేటీఆర్

24 గంటల విద్యుత్ పై చర్చ కోసం సిద్దిపేట, సిరిసిల్ల, చింతమడక, గజ్వేల్, మంత్రి జగదీశ్వర్ రెడ్డి సొంత గ్రామం అయినా సరే ఎక్కడికైనా తాను రావడానికి రెడీగా ఉన్నానని అన్నారు. విద్యుత్ కొనుగోలు పేరుతో పదే పదే ప్రజలను దోచుకుంటున్నారని ఆక్షేపించారు. దొంగ లెక్కలు చూపించి రూ.8 నుంచి రూ.9 వేల కోట్లు దోచుకుంటున్నారని ఆరోపించారు. దీని మీద విచారణ చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా? అని నిలదీశారు. రాష్ట్రంలో కేవలం 8 నుంచి 12 గంటల త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా అవుతోందని అన్నారు.వ్యవసాయానికి ఉచిత కరెంటు అంశాన్ని ప్రజల సెంటిమెంట్ గా మారుస్తూ స్వార్థం కోసం సీఎం కేసీఆర్ వాడుకోవద్దని తానా సభల్లో తాను చెప్పినట్లుగా రేవంత్ రెడ్డి వెల్లడించారు. అక్కడ చేసిన వ్యాఖ్యలను తప్పుడుగా ప్రచారం చేసి అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ఆక్షేపించారు. ఉచిత కరెంట్ అనేది పేటెంట్ కాంగ్రెస్ పార్టీది అయితే, అసలు కాంగ్రెస్ పార్టీనే కరెంటు ఇవ్వలేదన్నట్లుగా మాట్లాడడం కరెక్టు కాదని రేవంత్ రెడ్డి అన్నారు.24 గంటల విద్యుత్ సరఫరా అంశంపై ప్రభుత్వాన్ని రైతులు ప్రశ్నించాలని రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు. గత తొమ్మిది ఏళ్ల ప్రభుత్వ పాలనపై రైతులు, ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు. రాష్ట్రంలో థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం పేరు మీద 30 శాతం కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. "గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ ను, రేవంత్ ను తిట్టకుండా బీఆరెస్ నేతలకు రోజు గడవడం లేదు. థర్మల్ పవర్ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని కబుర్లు చెప్పారు. 24 గంటల విద్యుత్ సింగిల్ ఫేజ్ అని, త్రీ ఫేస్ 24 గంటలు ఇవ్వడం లేదని సీఎండీ ప్రభాకర్ రావు జనవరి 30న చెప్పారు. ఇవాళ 24గంటల కరెంటుపై జర్నలిస్టులు ప్రశ్నిస్తే ప్రెస్ మీట్ నుంచి వెళ్లిపోయారు. వ్యవసాయానికి అవసరమైనంత మాత్రమే ఇస్తున్నామన్నారు. నేను అమెరికాలో, హైదరాబాద్ లో ప్రశ్నించింది ఇదే.. 24 గంటల కరెంటు ఇవ్వకుండా ఏటా 16 వేల కోట్లతో కరెంటు కొంటున్నారు. ఏటా రూ.8వేల కోట్లు దోచుకుంటున్నారు." రైతులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిస్తున్నా.. రాహుల్ పై కేటీఆర్ వ్యాఖ్యలకు నిరసనగా కేటీఆర్ ను ఎక్కడికక్కడ అడ్డుకోండి. 24 గంటల విద్యుత్ ఇచ్చే వరకు రైతు వేదికలకు తాళం పెట్టి నిరసన తెలపండి. రుణమాఫీ, పోడు భూముల పట్టాలు 24 గంటల కరెంటు ఇచ్చే వరకు.. బీఆరెస్ ఎమ్మెల్యేలను చెట్లకు కట్టేసి నిలదీయండి. అవగాహన లేకే కేటీఆర్ నాపై పనికిమాలిన విమర్శలు చేస్తున్నారు. "బీజేపీ, బీఆరెస్ చీకటి మిత్రులు.. వారిద్దరిది ఫెవికాల్ బంధం. కేసీఆర్ నాయకత్వంపై హరీష్ రావుకు విశ్వాసం ఉంటే.. కేసీఆర్ ఈసారి మళ్లీ గజ్వేల్ లో పోటీ చేయాలి. సిట్టింగులందరికీ సీట్లు ఇవ్వాలి. కేసీఆర్ పాలనకు ఇదే రెఫరెండం లాంటిది. మూడోసారి అధికారంలోకి వస్తామన్న కేసీఆర్ కు గజ్వేల్ లో పోటీ చేయడానికి భయం ఎందుకు? సిట్టింగులకు సీట్లు ఇవ్వడానికి ఎందుకు జంకుతున్నారు?" అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

## ఇవాళ చీకోటి ప్రవీణ్

అడ్డుకోవడంతో పాటు అతని వెనకాల ఉన్నటి సెక్యూరిటీని కూడా ఆపారు.ఆ సమయంలో వాళ్ళ దగ్గర ఉన్న వెపన్స్‌ని గుర్తించిన హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ అధికారులు వెంటనే ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకొని పక్కకు వెళ్లి విచారించారు. దీంతో కొద్దిసేపు అక్కడ గందరగోళం నెలకొన్నప్పటికీ పోలీసులు మాత్రం సీరియస్‌గా ఆ ముగ్గురి దగ్గర ఉన్న వెపన్స్‌ని లాక్కొని పరిశీలించారుఅంతేక అక్కడ చికోటి ప్రవీణ్ గన్మెన్ల వ్యవహారం బయటకు వచ్చింది. ఎక్స్ సర్వీస్ మెన్‌లు, ఎక్స్ సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్‌తో పాటు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్న ముగ్గురు వ్యక్తుల దగ్గర ఉన్న వెపన్స్‌కి సంబంధించిన లైసెన్సులు సరిగా లేవని గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు హైదరాబాద్ పోలీసులు. ఈ ముగ్గురు తమ దగ్గర ఉన్న వెపన్స్‌ని వేరే పనుల కోసం పబ్లిక్‌గా థ్రెట్ ఉన్న వ్యక్తులకి సెక్యూరిటీగా వచ్చామని చెప్తున్నప్పటికీ వాళ్ల దగ్గర ఉన్న లైసెన్స్‌ల పైన పోలీసులు అనుమానాలు వ్యక్తం చేశారు. అంటే వాళ్ల దగ్గర ఉన్నటువంటి లైసెన్సు కరెక్ట్ గా లేవు కాబట్టే వాళ్లపైన చీటింగ్‌తో పాటు సర్జరీ ఆన్సర్ కింద కేసులు పెట్టారు.పబ్లిక్ లో షో కోసం, సొసైటీలో పేరు కోసం గన్మెన్లను వాడుకుంటున్నారు విమర్శ ఎప్పటినుంచో చాలామంది పైన ఉంది. ఇప్పుడు తాజాగా చికోటి వ్యవహారం కూడా అదే రకంగా మారింది. ఆయనకున్న సెక్యూరిటీ థ్రెట్ ఎవరికి తెలియదు కానీ ఆయన మాత్రం ముగ్గురు ప్రైవేట్ గన్మెన్లతో ఎక్కడికి వెళ్లినా హంగామా చేస్తున్నారు. దీంతో పోలీస్ శాఖ ప్రైవేట్ గన్మెన్ల వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుంది. ఇష్టం వచ్చినట్టు ఇక్కడ ప్రైవేట్ గన్మెన్లను పెట్టుకొని తిరిగితే సహించబోమని హైదరాబాద్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. కేవలం హైదరాబాదులోనే కాదు, చాలామంది యూట్యూబర్లు సొసైటీలో పేరు కోసం గన్మెన్లను బౌన్సర్లను వేసుకొని తిరుగుతున్న వారిపట్ల చాలా సీరియస్‌గా చర్యలు ఉంటాయని తెలంగాణ పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## ఏపీలో అడుగుపెట్టనున్న ప్రియాంక

పాత నాయకులను ముందుకు తేవడం అలాగే పార్టీని వీడిన వారిని చేర్చుకోవాలని కూడా ఆలోచిస్తున్నారుట. ఈ రోజుకీ కాంగ్రెస్ లో ఉన్న సీనియర్ నేతలు రఘువీరారెడ్డి సాకె శైలజానాథ్ ఎం ఎం పల్లం రాజు టీ సుబ్బరామిరెడ్డి కనుమూరి బాపిరాజు చింతా మోహన్ వంటి వారు అనేక మంది ఉన్నారు. ఇక చాలా మంది కాంగ్రెస్ ని వీడి వెళ్ళిన వారు కూడా ఆ పార్టీ కచ్చితంగా కేంద్రంలో అధికారంలోకి వస్తుందంటే తిరిగి ఏపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. వీటన్నిటికీ తెలంగాణా ఫలితాలు ఒక కొలమానంగా ఉంటాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఏపీకి వస్తున్న ప్రియాంకాగాంధీ వైసీపీ పాలన మీద సమరభేరీ మోగిస్తారు అని అంటున్నారు. అదే టైంలో ఆమె అమరావతి రైతులను కలసి వారికి అండగా కాంగ్రెస్ ఉంటుందని చెబుతారు అని అంటున్నారు. అదే విధంగా ఏపీలో విపక్ష పార్టీల రాజకీయాన్ని గమనిస్తారని తమతో కలసి వచ్చే వారు ఎవరో ఆమె బేరీజు వేసుకుంటారు అని అంటున్నారు. ఇప్పటికైతే యూపీయే కూటమిలో కమ్యూనిస్టులు ఉన్నారు. ప్రాంతీయ పార్టీలు మాత్రం బీజేపీ కోసం చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ కాదనుకున్నా లేక టీడీపీ వద్దు అనుకున్నా ఏపీలో కొత్త రాజకీయానికి తెర లేస్తుంది. దానికి ఇంకా కొంత సమయం పట్టవచ్చు కానీ ఈలోగా ప్రియాంకా గాంధీ ఏపీలో చేసే పర్యటన కొన్ని సంకేతాలను మాత్రం ఇస్తుంది అని అంటున్నారు. బహుశా తెలంగాణా ఎన్నికల తరువాత కాంగ్రెస్ అక్కడ పవర్ లో వస్తే మాత్రం కచ్చితంగా ఏపీలో ఎన్నో మార్పులు జరుగుతాయని అంటున్నారు. దీంతో ప్రియాంకా ఆగస్టులో ఏపీ ఎంట్రీ మీద అందరి చూపూ ఉంది.

## హత్యాయత్నం కేసు

**జయభేరి, హైదరాబాద్, :**

హుస్సేనీఅలాం పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు అరవింద్ కుమార్ యాదవ్‌పై కేసు నమోదు అయింది. ప్రస్తుతం ఆయన కూడా కాంగ్రెస్‌లో యాక్టివ్‌గా ఉన్నారు.ఇండియన్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. హుస్సేనీఆలాంలో నివాసం ఉండే గొల్లకిడ్కీలో పార్కింగ్ విషయంలో గొడవ జరిగింది. ఇది కాస్త కొట్టుకునే వరకు వెళ్లింది. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం ప్రకాష్ యాదవ్, మధుకర్ యాదవన్ అనే ఇద్దరు వ్యక్తులను అరవింద్‌కుమార్ యాదవ్ కొట్టారు. వీళ్లిద్దరు నైబర్సే కాకుండా అరవింద్‌కు దూరపు బంధువులు అనే అంటున్నారు.వాగ్వాదం జరుగుతున్న టైంలో అరవింద్ కుమార్ కోపంతో చేతిలోకి బీర్ బాటిల్ తీసుకొని మధుకర్ బంధువు అయిన శ్రీకాంత్ పై దాడి చేశారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో స్థానికులు జోక్యం చేసుకొని వారందర్నీ శాంతిపజేశారు. అక్కడి నుంచి ఆవేశంతో వెళ్లిపోయిన అరవింద్ తన గ్యాంగ్‌తో మళ్లీ ఆ ప్రాంతానికి వచ్చినట్టు చెబుతున్నారు. కాసేపటి తర్వాత గోపాల్, నరేష్, మొహిసిన్ సహా ఇతర స్నేహితులతో అపార్ట మెంట్ ఏరియాకు వచ్చిన అరవింద్ కుమార్... మధుకర్‌ను కొట్టారు. అతని ఇంటిలోని వస్తువులను కూడా ధ్వంసం చేశారు. దీన్ని అడ్డుకున్న మహిళలపై కూడా దౌర్జానికి దిగారని చెబుతున్నారు. అసభ్య కరమైన పదాలతో తిట్టారని అంటున్నారు. వ్యక్తులను కొట్టి, ఇంట్లో వాళ్లను తిట్టడమే కాకుండా ఇంటిలోని వస్తువులను కూడా ధ్వంసం చేశారు. ఈ క్రమంలోనే వచ్చిన వాళ్లు మధుకర్ ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు, బంగారం, నగదు తీసుకెళ్లిపోయినట్టు పోలీసులు చెబుతున్నారు. అరవింద్ కుమార్ బ్యాక్ అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత స్థానికు సాయంతో మధుకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేస్ రిజిస్టర్ చేశారు. ఇంట్లో చొరబడి దౌర్జన్యం చేయడం, బెదిరించడం, హత్యాయత్నం సెక్షన్‌ల కింద కేసులు రిజిస్టర్ చేశారు.

# త్వరలో ఎస్ ఐ పోస్టుల ఫలితాలు

**జయభేరి, హైదరాబాద్ :**



పోలీసు ఉద్యోగాల భర్తీ ప్రక్రియ తుది దశకు చేరుకుంది. అభ్యర్థుల సర్టిఫికేట్ల పరిశీలన పూర్తికావడంతో.. వారంరోజుల్లో ఎస్ఐ పోస్టులకు ఎంపికైనవారి తుది జాబితాను తెలంగాణ పోలీసు నియామకబోర్డు విడుదల చేయనుంది. అభ్యర్థుల వ్యక్తిగత ప్రవర్తన, నేరచరిత్రపై స్థానిక పోలీసు స్టేషన్ల నుంచి వివరాలు సేకరించిన తర్వాత అభ్యర్థులకు నియామపత్రాలు అందజేయనున్నారు. అభ్యర్థులకు ఆగస్టు నుంచే పోలీసు శిక్షణ ప్రారంభంకానుంది. కానిస్టేబుల్ తుది జాబితాను కూడా రెండు వారాల్లో వచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది.తుది రాతపరీక్షలో ఎంపికైన వారిలో నుంచి 97,175 మంది అభ్యర్థులు ధ్రువీకరణపత్రాల పరిశీలనకు హాజరయ్యారు. వీరిలో నుంచే కటాఫ్ మార్కుల ఆధారంగా తుది ఎంపిక జాబితాను తయారు చేస్తారు. ఎస్సైల ఎంపికకు మల్టీ జోన్లలోని పోస్టుల ఖాళీల ఆధారంగా, కానిస్టేబుళ్ల ఎంపికకు జిల్లాల్లోని ఖాళీలకు అనుగుణంగా కటాఫ్ మార్కుల్ని నిర్ణయిస్తున్నారు. సామాజికవర్గాల వారీగా, మహిళలు, పురుషులు, ప్రత్యేక కేటగిరీలు, రోస్టర్ పాయింట్లు... ఇలా దాదాపు 180కిపైగా అంశాలను పరిగణనలోకి తీసుకొని కటాఫ్ మార్కులు నిర్ణయించాల్సి ఉన్నందున కూలంకషంగా పరిశీలిస్తున్నారు.ఈ కసరత్తు పూర్తయిన తర్వాత తుది జాబితాను ప్రకటిస్తారు. అంతా సవ్యంగా సాగితే ఈ నెల రెండో వారంలో జాబితా వెలువడే అవకాశముంది. అయితే... మొదట ఎస్సైలుగా ఎంపికైన 579, ఏఎస్సైలుగా ఎంపికైన ఎనిమిది మంది జాబితాలను వెల్లడించాలని నిర్ణయించారు. ప్రస్తుతం తుది రాతపరీక్షలో ఎంపికైన 97,175 మందిలో పలువురు ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులకు రెండింటికీ పరీక్షలు రాశారు. తొలుత ఎస్సై విజేతల్ని ప్రకటిస్తే బ్యాక్‌లాగ్‌లను నివారించవచ్చనేది నియామక మండలి ఆలోచన. ఎస్సైగా ఎంపికైన వారి నుంచి కానిస్టేబుల్ పోస్టును వదులుకుంటామని అండర్ టేకింగ్ తీసుకుంటారు. ఇలా చేస్తే ఖాళీ అయిన కానిస్టేబుల్ పోస్టు స్థానంలో మరొకరు ఎంపికయ్యే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.తుది ఎంపిక జాబితాలో పేరున్నా... అప్పుడే ఉద్యోగపత్రం అందుకునే అవకాశం ఉండదు. ఆ జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరికి సంబంధించిన నేపథ్యం, నేరచరిత్ర, ప్రవర్తన... తదితర అంశాలను క్షుణ్నంగా పరిశీలిస్తారు. ఈ ప్రక్రియను జిల్లాలవారీగా స్పెషల్ బ్రాంచ్(ఎస్‌బీ) చేపట్టనుంది. క్రిమినల్ అండ్ క్రైమ్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్(సీసీటీఎన్ఎస్) డేటాను విశ్లేషించడంతోనే సరిపెట్టకుండా క్షేత్రస్థాయి పరిశీలనపైనా ఎస్‌బీ దృష్టి సారించనుంది. విజేతల తాత్కాలిక, శాశ్వత చిరునామాల్లో పర్యటించి అక్కడి ఠాణాల్లో ఏమైనా కేసులున్నాయా...? అని పరిశీలించిన తర్వాత మండలికి నివేదిక పంపనున్నారు. పుణె ప్రధాన కేంద్రంగా గల బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర దేశవ్యాప్తంగా ఉన్న శాఖల్లో ఆఫీసర్ స్కేల్ 2, 3 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిద్వారా మొత్తం 400 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఏదైనా డిగ్రీ లేదా సీఏ, సీఎంఏ, సీఎఫ్ఏ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉన్నవారు దరఖాస్తు చేపుకోవడానికి అర్హులు. సరైన అర్హతలు గల అభ్యర్థులు జులై 25 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. భారత హోంమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీ), కానిస్టేబుల్ (డ్రైవర్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలచేసింది. దీనిద్వారా 458 కానిస్టేబుల్ ఖాళీలను భర్తీ చేయనుంది. పదోతరగతి లేదా తత్సమాన విద్యార్హతతోపాటు హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ తదితరాల ఆధారంగా పోస్టుల భర్తీ చేపడతారు. అర్హులైన అభ్యర్థులు జూన్ 27 నుంచి జులై 26 వరకు ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది.

# సర్వేల ఆధారంగా టిక్కెట్లు

**జయభేరి, హైదరాబాద్ :**



కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణపై ఫోకస్ పెట్టింది. టికెట్ల ఖరారు, మేనిఫెస్టో రూపకల్పనపై దృష్టిపెట్టింది. అయితే సిఫార్సులకు ఛాన్స్ లేకుండా సర్వేల ఆధారంగా టికెట్లు ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ కు అనుకూలంగా వాతావరణం మారుతుందని భావిస్తున్న అధిష్ఠానం... ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటుంది. తెలంగాణ రాజకీయాలపై దృష్టి సారించిన కాంగ్రెస్ అధిష్ఠానం... పార్టీలో నేతల వ్యవహార శైలిపై కన్నేసింది. క్షేత్రస్థాయి పరిస్థితులు, నేతల వ్యాఖ్యలపైన ఎప్పటికప్పుడు అధిష్ఠానం సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ మేనిఫెస్టో మొదలు టికెట్ల ఖరారుపై తాజాగా పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేసింది. అన్ని వర్గాలను ఆకట్టుకునే విధంగా మేనిఫెస్టో ఉంటుందని, వ్యక్తిగత అభిప్రాయాలకు తావు లేదని హైకమాండ్ క్లారిటీ ఇచ్చింది. ఇదే సమయంలో టికెట్ల పై ఎవరు హామీ ఇచ్చినా అంతిమ నిర్ణయం పార్టీ హైకమాండ్ దేనని నేతలకు తేల్చి చెప్పింది.తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. దీంతో ఏ ఒక్క అవకాశం వదులుకోవటానికి పార్టీలు సిద్ధంగా లేవు. ఎలాగైనా అధికారంలోకి రావటమే లక్ష్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ రాజకీయాలు స్టార్ట్ చేశారు. పార్టీలో పరిస్థితులను చక్కదిద్దేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం... మినిట్ టు మినిట్ సమాచారం సేకరిస్తోంది. టీపీసీసీ చీఫ్ తో సహా ఏ స్థాయి నేత అయినా పార్టీకి ఇబ్బంది కలిగించేలా వ్యవహరించినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిందని సర్వే సంస్థలు అందించిన నివేదికలను బట్టి కాంగ్రెస్ హైకమాండ్ కీలక నిర్ణయాలకు సిద్ధమైంది. దీనికి అనుగుణంగా ఏ ఒక్కరినీ విస్మరించకుండా అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత ఇచ్చేలా మేనిఫెస్టో రూపకల్పనకు సిద్ధం అవుతోంది. పేదలు, మధ్య తరగతి, అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా మేనిఫెస్టో సిద్ధం చేయాలని నిర్ణయించింది.ఇదే సమయంలో పార్టీ టికెట్ల పై కొందరు నేతలు హామీలు ఇస్తున్నట్లుగా వస్తున్న వార్తలపై హైకమాండ్ ఫోకస్ చేసింది. కొందరు ముఖ్యనేతలు తామే టికెట్లు ఇప్పిస్తామని చెబుతున్న మాటలను హైకమాండ్ సీరియస్ గా తీసుకుంది. గెలుపే ప్రామాణికంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, పార్టీ ముఖ్య నేతలకు తేల్చి చెప్పినట్లు సమాచారం.

వారసులు, అనుచరులకు టికెట్లు ఇచ్చే అవకాశం లేదని పార్టీ అధినాయకత్వం వెల్లడించింది. ప్రాంతీయ సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకొని అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ గెలుపు మాత్రమే లక్ష్యంగా టికెట్ల ఖరారు ఉంటుందని తేల్చేసింది. ముఖ్య నేతలకు మద్దతుగా నిలిస్తే టికెట్లు ఖాయమనే భావనలో ఉన్న నేతలకు హైకమాండ్ నిర్ణయం మింగుడు పడటం లేదు. ప్రజలతో మమేకమైన నేతలకు, కార్యకర్తలకే ప్రాధాన్యత ఉంటుందని ఇప్పటికే రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ మాణిక్ రావు ఠాక్రే పలుమార్లు తెలిపారు. టికెట్ల విషయంలో సిఫార్సులకు అవకాశం లేకుండా.. క్షేత్ర స్థాయి సమాచారం, పార్టీకి పనిచేసిన విధానం, ప్రజల్లో పలుకుబడి, గెలుపునకు అవకాశాలు ఇలా అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని టికెట్ల ఖరారు ఉంటుందని పార్టీ నాయకత్వం స్పష్టం చేసింది.

# భారీగా పెరుగుతున్న బియ్యం ధరలు

**జయభేరి, కరీంనగర్ :**



సన్నం రకం బియ్యం ధరలు చుక్కలు చూపిస్తున్నాయి.. ఈ మూడు నెలల్లో వేయి రూపాయలకు పైగా రేటు పెరిగిపోయింది.. ఇంకా ధరలు పెరుగుతాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. దీంతో సామాన్యులు లబోదిబోమంటున్నారు. ఈసారి ప్రతికూల వాతవరణంతో పాటు దిగుబడి రాకపోవడంతో.. బియ్యం ధరలు అమాంతం పెరిగిపోతున్నాయి. అంతేకాకుండా.. సన్నం రకం వరిని సాగు చేయడం తగ్గించడం.. ఇప్పుడు.. ఈ ధరల పెరుగుదలకు కారణమైంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో.. సన్నం రకం బియ్యం ధరలు పెరిగిపోతున్నాయి. మూడు నెలల ముందు.. తరువాత భారీ వ్యత్యాసం పెరిగింది. ఏకంగా క్వింటాకు... వేయి నుంచీ 12000 రూపాయాల ధరలు పెరిగిపోయాయి. ఈ సారి... ప్రతి కూల వాతవరణ ప్రభావం కూడా చూపింది.. అంతేకాకుండా రైతులు.. సన్నం రకం వరిని సాగు చేయడం తగ్గించారు.. దొడ్డు వరికి, సన్న వరి మద్దతు ధరషయంలో పెద్దగా తేడా లేదు. అంతేకాకుండా సన్నం వరి సాగు చేస్తే పెట్టుబడి కూడా ఎక్కువగా ఉంటుంది. వివిధ రకాల పురుగులు దాడులు చేస్తాయి. దీంతో ఎక్కువగా మందులు పిచికారి చేయాలి. గత సంవత్సరం... భారీ వర్షాల కారణంగా.. పంట నష్టం వాటిల్లింది.. ప్రతియేటా.. సన్నాల వరి సాగు తగ్గుతూ వస్తుంది. తాజాగా సన్నాల ధరలు, ఆమాంతం పెరిగిపోవడంతో.. సన్నం వరి సాగును ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తుంది. కానీ... మళ్లీ పంట రావడానికి.. ఆరు నెలల సమయం పడుతుంది. పెరిగిన ధరల కారణంగా సామాన్యుడు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. మొన్నటి వరకు బిపిటి క్వింటాలుకు 4 వేయిల రూపాయాలు ఉండగా.. ఇప్పుడు.. 5000 వరకు అమ్ముతున్నారు. అదే విధంగా జై శ్రీరామ్... క్వింటాలుకు 5300 ఉండగా ఇప్పుడు 6 వేల వరకు అమ్ముతున్నారు. అదే విధంగా హెఎమ్టీ 5000 రూపాయలు ఉండగా.. ఇప్పుడు ఆరు వేల వరకు అమ్ముతున్నారు. దాదాపున.. క్వింటాలు.. వేయి రూపాయల వరకు పెరిగిపోయింది. ఇంకా.. పెరిగే అవకాశం ఉంది.

రిటైల్ ధరలు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీ చేసినా.. సరిగా ఎవ్వరూ తినడం లేదు.. చాలా మంది సన్నం బియ్యమే తింటున్నారు. ధరల నియంత్రణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నియోగదారులు కోరుతున్నారు. ఎన్నడూ లేని ధంగా ఒక్కేసారి క్వింటాలు వేయి రూపాయాలకు పైగా ధర పెరిగింది. బియ్యం ధరలు పెరిగిపోయాయని వినియోగదారులు అంటున్నారు.

క్వింటాలు వేయి రూపాయాలకు వరకు పెరిగిందని వాపోతున్నారు.

# ఎలాంటి గుంతలు.. గతుకులు లేకుండా నిర్మించాలి



**జయభేరి, మేడిపల్లి :**
ఉప్పల్ నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్ట్ పనులలో భాగంగా పీర్జాదిగూడ కమాన్ నుండి సిపిఆర్ఐ వరకు నెలకొన్న రోడ్డు సమస్యలపై మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ వంశీ కృష్ణ, గాయత్రి కన్స్ట్రక్షన్ ప్రాజెక్టు మేనేజర్ అశోక్ గోవింద్ బంగార్, ప్రాజెక్ట్ అడ్మిన్, ఇంచార్జ వాసు, ట్రాఫిక్ సి ఐకృష్ణంరాజు, ఎస్ ఐ రాజు, సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.

**చర్చించిన అంశాలు...**
నగర పరిధిలో సుమారు ఆరున్నర కిలోమీటర్లు మేర రోడ్డు విస్తరణ పనులకు మంజూరైన రూ. 3కోట్ల 75లక్షల రూపాయలను నేషనల్ హైవేస్ అథారిటీ అఫ్ ఇండియా ఢిల్లీ వారు నిలుపుదల చేయడం జరిగింది. వాటిని తక్షణమే విడుదల చేసేవిధంగా మరోసారి ప్రయత్నించడం. సిపిఆర్ఐ వద్ద గల సెజ్ స్కూల్ వద్ద పనులల్లో భాగంగా వాటర్ డ్రైన్ పైప్ లైన్ నిర్మాణంతో పాటు మంచి నీటి వాటర్ పైప్ లైన్ నిర్మాణ పనులను తక్షణమే మొదలు పెట్టవలసిందిగా సూచించడం జరిగింది. వరంగల్ జాతీయ రహదారి 100 ఫీట్లతో నిర్మించనున్న రెండు లైన్ల బీ.టి రోడ్డుతో పాటు అదనంగా మూడవ లైన్ ఎలాంటి గుంతలు, గతుకులు లేకుండా పటిష్టంగా తక్షణమే మట్టి రోడ్డు నిర్మిచవలసిందిగా ఆదేశించడం జరిగింది.

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ జాతీయ రహదారి వెంట 100 ఫీట్ల లోపు ఉన్న ఆక్రమణలను సాధ్యమైనంత త్వరగా తీసివేయాలని నిర్ణయించడం జరిగింది. రోడ్డు విస్తరణలో భాగంగా స్థలం/ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు కేంద్రం ప్రభుత్వం నుండి నష్ట పరిహారం సుమారు రూ.35 కోట్ల రావలసిన ఉన్నది అలాగే ఇప్పటికే మంజూరైన రూ.7 కోట్ల రూపాయలను కీసర కొత్త ఆర్డీఓ నియమితులైన వెంటనే నిర్వాసితులకు తక్షణమే అందించే విధంగా ప్రయత్నం చేయడం.


# ఓట్లు వేసిన ప్రజలపై కార్పొరేటర్ భర్త కక్ష్య సాదింపూ చర్యలా?

## కాలనీ అధ్యక్షుడిపై భౌతిక దాడి అపై పోటీ సంఘం ఏర్పాటు

## కుట్రలకు దౌర్జన్యాలకు తెగించి దాడులు చేస్తున్న కార్పొరేటర్ భర్త దానగళ్ళ యాదగిరి








**జయభేరి, మేడిపల్లి :**
భారతీయ మహిళలు కేవలం వంటింటి కుందేల్లాల కాకుండా అవనీలో సగం... ఆకాశంలో సగం.. అవకాశాల్లో సగం అన్నింటా మహిళల ప్రాతినిధ్యం ఉండాలంటూ భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మహిళలకు రాజకీయాల్లో కొన్ని రకాక హక్కులను పొందుపరిచారు. కానీ సతుల పదవిని అడ్డుపెట్టుకుని కొంత మంది రాజకీయ నాయకులు తమ అధిపత్యాన్ని చెలాయిస్తున్నారు. వివరాల్లోకి వెళితే బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 13వ డివిజన్ కార్పొరేటర్ భర్త రాజకీయ స్వేచ్ఛతో అధికార దాహంతో ఎన్నో అక్రమాలు అవినీతిలు చేస్తున్న పట్టించుకోకుండా భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పురుషులతో సమానంగా స్త్రీలు ఉండాలని చట్టంలో పొందుపరిచారు. న్యాయ బద్ధంగా చట్టాలు రాజకీయ పదవులు ప్రతి ఒక్కటి సమానంగా స్త్రీలకు వర్తించాలని తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన మహా గొప్ప మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నీ అవమాన పరుస్తున్న బోడుప్పల్ 13వ డివిజన్ కార్పొరేటర్ దానగళ్ళ అనిత బోడుప్పల్ కార్పొరేటర్ గా గెలిచి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ ప్రజల కు ఎలాంటి అభివృద్ధి పనులు చెయ్యక ప్రజల ఆసౌకర్యాలకు గురి చేస్తున్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన కార్పొరేటర్ ఇంటికే పరిమితమై, భర్త చెప్పిందే వేధంగా భావిస్తూ, స్త్రీ కార్పొరేటర్ కు రాజకీయ స్వేచ్ఛ ఉన్న ఉపయోగించడం లేదు. తన భర్త కార్పోరేటర్ భార్య చాటున ఎన్ని అక్రమాలకు పాల్పడ్డుతున్న భర్త ను ప్రశ్నించకుండా తప్పులను సమర్థించుకుంటున్నావు. ఓట్లు వేసిన ప్రజలు కు న్యాయం చేయలేని వ్యక్తివి... మీ డివిజన్లో ప్రజలు ఎన్నో కష్టాలు పడి రూపాయి రూపాయి పోగేసిన డబ్బుల తో ఇండ్లను కొనుక్కొని నూతనంగా గృహాలు కట్టుకుంటుంటే డివిజన్ లో వారి దగ్గర నుండి నీ కార్పొరేటర్ పదవిని అడ్డుపెట్టుకొని నీ భర్త లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. అయిన నీ భర్తపై చట్టరీత్య చర్యలు తీసుకోలేని స్థితిలో ఉన్న నీవు... నీ భర్త ఉదయం 7 గంటల నుండి నీ డివిజన్లో కష్టపడుతున్ననని స్వయంగా మీడియా ముందు గొప్పలు చెప్పుకుంటూ తిరుగుతున్నాడు. కార్పొరేటర్ నీవైతే నీ భర్త ఎందుకు నీ డివిజన్లో తిరుగుతున్నాడు. నీకు రాజ్యాంగం సర్వ హాకులిస్తే స్త్రీగా నిన్ను రిజర్వేషన్లు గెలిపించిన ప్రజల కు ఏమి న్యాయం చేస్తున్నావు. ఒక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చెయ్యలేని నీవు ప్రతిరోజు రోడ్లు వేసాం అని స్వయంగా మీడియా ముందు గొప్పలు చెప్పుకుంటూన్నారు. ప్రజలు కట్టే పన్నుతో మీకు జీతాలు వస్తున్నాయి. చివరికి ఓట్లు వేసిన ప్రజలపై అర్ధరాత్రి నీ భర్త దాడులకు పాల్పడుతూ రౌడీయిజం చేస్తున్న నీవు దాడిని ఖండించక పోగా నీకోసం కష్టపడి ఓట్లు వేసిన వ్యక్తులపై నీ భర్త కేసు నమోదు చేస్తున్నాడు. నీ డివిజన్లో కాలనీ అధ్యక్షులకు నీవు కార్పొరేటర్ గా నీ లెటర్ ప్యాడ్ మీద ఆకుపచ్చ పెన్నుతో వారి పదవులను రాసి ఇస్తున్నావు. కాలనీలలో సంఘాలకు, నీ పదవికి సంబంధం లేని విషయంలో నీవు తలదురు స్తున్నావు. మహిళ కార్పొరేటర్లు సుమారు ఎంతో మంది ఉన్నారు. కానీ ఇలాంటి పని ఇప్పటివరకు ఎక్కడ చూసినట్లుగా ను, చేసినట్లుగా ను తెలవడం లేదు. మీ డివిజన్లో కులాలలో గొడవలు పెట్టించి నీ భర్త రాజకీయం చేస్తున్నాడు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏ ఒక్క డివిజన్లో ఇలాంటి గొడవలు కార్పొరేటర్ కానీ కార్పొరేటర్ భర్తలు ఇలాంటివి చేయలేదు. గత 20 సంవత్సరాల నుండి దేవేందర్ నగర్ కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీ, గౌతమ్ నగర్ కాలనీ, సీతారాం నగర్ కాలనీ, ఎంతో మంది ఎం.పీ.టీ.సీలు వార్డ్ మేంబర్లు గెలిచిన ఈ ప్రాంతాని కి ఎన్నో అభివృద్ధి పనులు అందించిన వ్యక్తులుగా ఇక్కడ నివసించిన ప్రజలు గుర్తించుకుంటున్నారు. కానీ ఇలాంటి రౌడీయిజం దౌర్జన్యాలు రాజకీయం ఏ ఒక్క నాయకుడు కూడా చేయలేదు.

**అతనికి ఎదురు తిరిగితే భౌతిక దాడులు...**
**లేదంటే ఎస్సి ఎస్టీ కేసులతో బెదిరింపులు...**
13 వ డివిజన్ కార్పొరేటర్ భర్త దానగళ్ల అనితా భర్త యాదగిరి కి వ్యతిరేకంగా ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై భౌతిక దాడులు చేయడమే కాకుండా ఎస్సీ ఎస్టీ కేసుల పేరుతో దాడులకు పాల్పడటం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యగా చెప్పాలి. దానగళ్ల యాదగిరి గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా చెలామణి అయ్యే క్రమంలో అప్పటి గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్ర ప్రకాష్ రెడ్డి తన మాట వినలేదనే అక్కసుతో అతనిపై భౌతిక దాడికి దిగడం అప్పట్లో సంచాలనం సృష్టించింది. అంతే కాకుండా దానగళ్ల యాదగిరి అనే వ్యక్తి తనకు ఎవరైనా వ్యతిరేకంగా వార్తలు రాస్తే దళితున్ని అయిన నాపై మీరు వార్తలు రాస్తారా మీ అంతూ చూస్తా మీపై ఎస్సీ ఎస్టీ కేసులు పెడ్తా అంటూ బహిరంగంగా బెదిరింపులకు దిగిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇక అన్నింటి కంటే ముఖ్యమైనది బ్రతనికి వచ్చిన కోడుకులు అంటూ బెదిరింపులకు దిగడం అయనకు పరిపాటిగా మారింది. కాంగ్రెస్ లో గెలిచి కేవలం కబ్జాలు... దౌర్జన్యాలకు పాల్పడటం కోసమే బీఅర్ఎస్ లో చేరాడని అతని పై ఉన్న విమర్శ అని ఆరోపించిన బైరుగోండ మల్లేష్ కాలనీ అధ్యక్షుడు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల

**జయభేరి, ఉప్పల్ :**
చిల్కానగర్ డివిజన్లోని విజ్ఞాన్ గ్రామర్ స్కూల్ వీధిలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్, నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు DE నిఖిల్ రెడ్డి, AE రాజ్ కుమార్ తో కలిసి పర్యవేక్షించడం జరిగింది. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ... జిహెచ్ఎంసి ఎలక్షన్ లో భాగంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తానని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి రాజీ లేకుండా నిధులు సమకూర్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మున్సిపల్ శాఖ మంత్రి KTR. మేయర్ గద్వాల విజయలక్ష్మి, MLA సుభాష్ రెడ్డి సహకారంతో జిహెచ్ఎంసి నిధులనుండి ప్రతి ఒక్క పనిని పూర్తి చేస్తామని కొనియాడారు. గత ప్రభుత్వాల హాయంలో ఎన్నడూ జరగని విధంగా చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి చెందుతుందని కాలనీ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ గారిని శాలువాతో సత్కరించి వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు. పొద్దున ఒక పార్టీ,సాయంత్రం ఒక పార్టీ, ర్యాలీలతో వచ్చి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, అబద్ధపు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ప్రజలను దోచుకోవాలన్న ఆలోచన తప్ప అభివృద్ధి చేయాలన్న ఆలోచన ఏమాత్రం లేదు అని కొని ఆడారు, 50 సంవత్సరాలు వారికి అవకాశం కల్పించిన





ఏమీ చేయక, ఇప్పుడు మళ్లీ అవకాశం ఇయ్యమని అడుగుతా ఉంటే చాలా విడ్డూరంగా ఉందని కొనియాడారు. ప్రజలు గమనిస్తున్నారు అభివృద్ధి ఏ ప్రభుత్వంలో జరిగిందని సంక్షేమ ఫలాలు ఏ ప్రభుత్వం ద్వారా అందుతున్నాయని, చిల్కానగర్ డివిజన్ ప్రజలు చాలా తెలివి పరులని, ఎలక్షన్లో ప్రజలు కచ్చితంగా ప్రతిపక్ష పార్టీలకు తగిన గుణపాఠం చెబుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, బాణాల నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, బాలేందర్, ఎండి షఫీ గౌస్, ఆండాలు, సరిత, సుందర్, ఉమా, MD షఫీ, సదానంద్ చారి, గౌస్, జిల్లాల ప్రవీణ్, శ్యామ్ చిన్న, కాలనీ అసోసియేషన్ సభ్యులు గుండ్ల వేణు, నరసింహ, సత్యనారాయణ, రాము, హేమ, రేణుక, నాగమ్మ, సునీత, లక్ష్మి,గుండ్ల పద్మ, మొదలగువారు పాల్గొన్నారు.



## ఘనంగా జన్మదిన వేడుకలు

**జయభేరి, హైదరాబాద్ :**
తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు బి శివశంకర్, శంకర్ రెడ్డి, మంచె నర్సింలు, నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ పి నారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ పి నారాయణ జన్మదిన వేడుకలు కార్మిక శాఖలోని కమిషనరేట్ కార్యాలయ ఆవరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి. ఈ సందర్భంగా మంత్రివర్యులు మల్లారెడ్డి గారు మాట్లాడుతూ... కార్మిక ఉద్యోగ పేద ప్రజల కోసం అనునిత్యం కృషి చేస్తున్న నారాయణ జన్మదిన వేడుకలు వందలాదిమంది కార్మిక ఉద్యోగుల మధ్యన జరుపుకోవడం సంతోష దయకమన్నారు. ఆయురారోగ్యాలతో మరింత ప్రజలకు సేవ చేయాలని మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకోవడం జరిగింది, అదేవిధంగా గజమాల పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ కమిషనర్ నదీమ్, అడిషనల్ కమిషనర్ గంగాధర్, జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్, చతుర్వేది, డిప్యూటీ కమిషనర్ శ్యాంసుందర్ జాదు, ఇతర అధికారులు ఉద్యోగులు, స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, చేవెళ్ల ఎంపీపీ రమణారెడ్డి, డిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు జి రాంబాబు యాదవ్, పార్టీ కార్యదర్శి రూప్సింగ్, యువ నాయకులు ముఠా జయసింహ, బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల మారయ్య, నాయకులు రమణారెడ్డి, శివశంకర్ ప్రభాకర్, మాధవ రెడ్డి, జయరాజు, కిరణ్, సంతోష, నరహరి రెడ్డి, మాధవ్ ప్రముఖ వ్యాపారవేత్త యనమల రాజు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## ఫలహారం బండ్లు..
## తోటేల ఊరేగింపు కు హాజరైన ఎంపీఆర్

**జయభేరి, ఉప్పల్ :**
రామంతాపూర్ బోనాలను పురస్కరించుకొని రామంతాపూర్ యాదవ్ సంఘము, రామంతాపూర్ మహంకాళి దేవాలయం, గంగపుత్ర సంఘం అద్వర్యం లో శ్రీనగర్ కాలనీ, రామ్ రెడ్డి నగర్, కే.సి .ర్ నగర్ లో ఉప్పల్ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో తౌఫిక్, తావీడబోయిన గిరిబాబు, సుర్వి మురళి గౌడ్, లింగంపల్లి రామకృష్ణ, వల్లపు శ్రీకాంత్ యాదవ్, సతీష్ గౌడ్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్, ఉపేందర్ రెడ్డి, సందీప్, భాస్కర్, పాలడుగు లక్ష్మణ్, రాఘవేందర్, హనుమంత్, ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, జీతు తదితరులు పాల్గొన్నారు.



## ఏసీఈ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ కవిత సొప్పరికి డాక్టరేట్

**జయభేరి, ఘట్ కేసర్ :**
మండల పరిధి అంకుషాపూర్ లోని ఏసీఈ ఇంజనీరింగ్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న కవిత సొప్పరి డాక్టరేట్ పొందారు. నగరంలోని జేఎన్టీయు యూనివర్సిటీ లో సివిఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ సుభాష్ చంద్ర పర్యవేక్షణలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో పరిణామాత్మక అల్గారిథమ్‌లను ఉపయోగించి డిజిటల్ వాటర్‌మార్కింగ్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆమెకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని సాధించేవరకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. నా తల్లిదండ్రులు యాదగిరి, సత్యమ్మల ఆశయాలను నెరవేర్చడంలో భాగంగా పొందిన డాక్టరేట్ వారికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి

## తెలంగాణలో విస్తారంగా కురుస్తున్నవర్షాలు
## 21 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



**జయభేరి, హైదరాబాద్ :**

కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఓ ప్రకటనలో తెలిపింది. వచ్చే నాలుగు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో.తెలంగాణకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మరోవైపు.. 21 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేయడం జరిగింది.

**భారీ నుంచి అతి భారీ వర్షాలు..**

కాగా.. జగిత్యాల, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, జనగాం, రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, సిరిసిల్ల, పెద్దపల్లి, మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, కరీంనగర్, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ఇక బుధవారం కూడా తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. వాయవ్య బంగాళాఖాతంలో రాగల 48 గంటల్లో ఒక ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ప్రస్తుతం వాయవ్య బంగాళాఖాతంలోని ఒడిసా పశ్చిమ బెంగాల్ తీరాల్లో ఉన్న ఆవర్తనం ప్రభావం వల్ల ఒడిసా పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ ప్రాంతాల్లో అల్పపీడన ప్రాంతం ఏర్పడిందని వెల్లడించింది.

**ఎక్కడ చూసినా వర్షాలే..!**

ఇదిలా ఉంటే.. కామారెడ్డి జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. కామారెడ్డితో పాటు తాడ్వాయి, మాచారెడ్డి, దోమకొండ, బీబీపేట్, బిక్కనూర్, సదాశివనగర్ మండలాల్లో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లపైకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు.. కొమరం భీం జిల్లాలోనూ ఇదే పరిస్థితి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు గ్రామాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వర్షంతో శ్రీరాంపూర్, ఇందారం, మందమర్రి, ఆర్కేపీ, ఖైరీగూడ ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచింది.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పలు జాగ్రత్తలు పాటించాలి

### వార్డు సందర్శనలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ




**జయభేరి, మంథని :**

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ సూచించారు.

మంగళవారం మంథని పట్టణంలోని 6వ వార్డ్ బోయినిపేటలో వార్డు సందర్శన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ నిర్వహించారు. వర్షా కాలం నేపథ్యంలో స్థానిక ప్రజలతో సీజనల్ వ్యాధుల రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ తెలియజేశారు. బోయినిపేటలో పలు అభివృద్ధి పనులకు స్థల పరిశీలన చేశారు. పలు వీధులలో జరుగుతున్న అభివృద్ధి పనులను, సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆమె స్థానిక కౌన్సిలర్ కాయితి సమ్మయ్య తో కలసి పరిశీలించారు. ప్రజలను నేరుగా కలిసి ముచ్చటించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బోయినపేటలో ఇంకా కొన్ని సీసీ రోడ్లను నిర్మించాలని ప్రజలు కోరారు. అదే విధంగా గొల్లగూడెంలో బలవీర హనుమాన్ దేవాలయం ముందు రాధాకృష్ణుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని యాదవ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. మీ విజ్ఞప్తులను తప్పకుండా పరిశీలిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ వార్డు సందర్శనలో తెనుగు గూడెం, గొల్ల గూడెం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు దుర్మరణం



**జయభేరి, సూర్యాపేట :**

విద్యుత్ షాక్ తో రైతు దుర్మరణం చెందిన సంఘటన మద్దిరాల మండల కేంద్రంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన నెల్లుట్ల సోమయ్య రోజు మాదిరిగానే వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి వ్యవసాయ మోటార్ వద్ద స్టాటరు కిందికి జరగడంతో దానిని స్టే వైర్ తో కట్టే సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ రావడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు అతనికి ఒక భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు.

# ఉర్దూ పాఠశాలలో బోధన సిబ్బందిని నియమించాలి

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు లేఖ ద్వారా విజ్ఞప్తి

**జయభేరి, జగిత్యాల:**

ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయులను నియామకం చేపట్టి, బోధన కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా కు మంగళవారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ రాశారు. ఉపాధ్యాయుల నియమాకంలో జాప్యంతోపాటు తాత్కాలికంగానైనా కూడా ఉపాధ్యాయులను నియమించకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో సంబంధిత సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యాబోధన అందని పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయింపు లేకపోవడంతో రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ఉచిత విద్య విద్యార్థులకు అందని పరిస్థితి నెలకొందన్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో 150 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, పొలాస ఉర్దూ మీడియం పాఠశాలకు నాలుగేళ్లుగా సోషల్ స్టడీస్, ఫిజికల్ సైన్స్ పోస్టులు కేటాయించకపోవడంతో విద్యార్థులు చదువులో వెనకబడే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ క్రమంలో విద్యార్థుల బోధన కోసం ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో నిధులు సమకూర్చి, తాత్కాలిక ప్రాతిపదికన సంబంధిత బోధనా ఉపాధ్యాయులను నియమించుకుని, వేతనాలు చెల్లిస్తూ, రెండేళ్లపాటు బోధన కొనసాగించారని వెల్లడించారు.ఈ ఏడాది ముస్లిం కమిటీలో నిధుల కొరతతో బోధకులకు వేతనాలు చెల్లించలేని పరిస్థితుల్లో తాత్కాలిక ప్రాతిపదికన ఉపాధ్యాయులను నియమించుకోకపోవడంతో, పాఠశాలలో సంబంధిత సబ్జెక్టులు బోధించేందుకు ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులకు పూర్తిస్థాయిలో బోధన అందని పరిస్థితి నెలకొందన్నారు. బోధకుల కొరతతో ఉర్దూ మీడియం విద్యార్థులు చదువులో వెనకపడకుండ, ఈ ఏడాది విద్యా సంవత్సరాన్ని కోల్పోకుండ, సబ్జెక్టుల బోధన సవ్యంగా సాగేలా తగిన చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు.



# 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా



**జయభేరి, జగిత్యాల:**

18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మున్సిపల్ కమీషనర్లు, బూత్ స్థాయి సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన, తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయాలని, చట్టపరిధిలో ఎన్నికల కమీషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందని, ఎన్నికల నియమావళి ననుసరించి విధులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లాలో 18 ఏళ్లు నిండిన వారందరి పేర్లను ఓటరు జాబితాలో ఓటరుగా నమోదు చేయాలని, బూతు స్థాయి అధికారులు వారి పరిధిలోని ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించాలని అన్నారు. ఓటరుగా నమోదు, మార్పులుచేర్పులు, తొలగింపులకు సంబంధించిన సమాచారంతో పాటు అందుకు అవసరమైన సమాచారం సేకరించి నిర్ణీత ఫారాల ద్వారా పనులు పూర్తీ చేయాలని, ఎన్నికల కమీషన్ జారీ చేస్తున్న ప్రతీ అంశాన్ని ఎన్నికల సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

ట్రాన్స్ జెండర్లు , సెక్స్ వర్కర్ల సమాచారాన్ని సేకరించి వారికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత ఆయా బూతు స్థాయి అధికారులకు ఉందని అన్నారు. దివ్యాంగుల ఓటర్ల పేరును నమోదు చేసి ఫ్లాగ్ చేయాలని అన్నారు. జెండర్, ఈ పి రేషియో లను పరిశీలించాలని సూచించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని బూతు స్థాయి అధికారులకు ఆయా సహాయ ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఓటరు జాబితా నుండి పేరును తొలగించే సమయంలో తొలగింపుకు కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో 18, 19 ఏళ్ళ వయస్సు కలిగిన యువత పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేయడంలో కొంత వ్యత్యాసం ఉన్నట్లు గమనించడం జరిగిందని, అలాగే 80 సంవత్సరాలకు పైబడి ఉన్న వారి పేర్ల తొలగింపునకు సమాచారాన్ని సేకరించాలని అన్నారు. ఒక ఫారంలో నమోదు చేయాల్సిన వివరాలు మరో ఫారంలో నమోదు చేయడం వలన తొలగింపునకు కారణం అవుతున్నాయని అన్నారు. నిర్దిష్ట ఫారాలలో పూర్తీ సమాచారాన్ని నమోదు చేయాలని అన్నారు. గత జనవరి 5 న ఫైనల్ ఎలక్టోరల్ సిద్ధం చేయడం జరిగిందని, త్వరలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రెండవ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరుతున్నదని, అక్టోబర్ 1, 2023 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరి పేరు ఓటరుగా నమోదు చేయవలసి ఉందని అన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, మాస్టర్ ట్రైనర్లు సంతోష్, నవీన్, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్ ను కలిసిన ముదిరాజ్ మహాసభ నాయకులు

**జయభేరి, కమాన్ పూర్ :**

హుజరాబాద్ ఎమ్మెల్యే మాజీ మంత్రి ఈటల రాజేందర్ ను మంగళవారం ముదిరాజ్ మహాసభ నాయకులు సన్మానించారు. మాజీ మంత్రి , హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ముదిరాజ్ ని వారి నివాసంలో కలిసి ఇటీవల బిజెపి రాష్ట్ర ఎన్నిక కమిటీ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. రాజేందర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు పిల్లి చంద్రశేఖర్ ముదిరాజ్ మరియు రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు విరబోయిన రాజేందర్ ముదిరాజ్ , ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పిడుగు సంపత్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ మత్స్య శాఖ జిల్లా అధ్యక్షుడు కలనేవా రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.





## విపక్షాల ఆరోపణలను ప్రజలు నమ్మరు

**జయభేరి, పరిగి :**

వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం చెన్గోముల్ కాంగ్రెస్ పార్టీపై విరుచుకపడ్డారు ఎంపి రంజిత్ రెడ్డి. కాంగ్రెస్ ,బీజేపీ పార్టీలు బిఆర్ఎస్ ప్రభుత్వం పై (బురద చల్లుదాం) ఏదో నింద వేద్దం అనుకుంటున్నారు.కానీ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు ఎంపి.వ్యవసాయం చేస్తున్న రైతులకు మూడు గంటల కరెంటు చాలు అంటావా రేవంత్ అంటు నిలదీశారు ఆయన.ఇప్పుడేమో నేను అలా అనలేదు అంటు సమర్థించుకుంటుంన్నారు.గతంలో ఉచిత కరెంటు ఇచ్చాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అది వాస్తవమే కాని ఇచ్చిన 7 గంటల్లో ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.వ్యవసాయం ఎక్కువ చేసుకునేవారు కాదని,మోటర్లు కాలిపోయేటివని వలసలు వెళ్లేవారని అన్నారు. చంద్ర బాబు శిష్యుడే రేవంత్ రెడ్డి ఆయన ఆడమన్నట్లు ఆటాడుతుండని అన్నారు.గతంలో 2014 ముందు 60వేల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి ఉండేది, ఇప్పుడు అదికాస్తా రెండు(2) కోట్ల 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వస్తుందని అన్నారు.కేసీఆర్ ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వడంతో సంవత్సరానికి మూడు పంటలు పండిస్తు సంతోషంగా రైతులు ఉన్నారని అన్నారు.ఉచిత విద్యుత్ కోసం 12 కోట్లు కర్చుపెడుతుంది కేసీఆర్ ప్రభుత్వం...ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తున్నారని ఎంపి రంజిత్ రెడ్డి అన్నారు.కేసీఆర్ ఉంటేనే రైతు బందు వస్తాది రైతు భీమా వస్తాది.. ఉచిత కరెంట్ వస్తాది... రైతుల మేలు ఆలోచించే వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ బిజెపి మాయమాటలు నమ్మొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో కీచక టీచర్

**జయభేరి, నంద్యాల :**

స్కూల్ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడు అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక తల్లిదండ్రులు దిశ ఎస్వోఎస్ కు కాల్ చేసి ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు టీచర్ పై కేసు నమోదు చేసారు. ఈ సంఘటన నంద్యాల జిల్లా నందికొట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నందికొట్కూరు లోని ఓ పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న విద్యార్థిని పట్ల అదే స్కూల్ లో పని చేస్తున్న ప్రమోద్ అనే టీచర్ అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక తల్లిదండ్రులకు విషయం తెలిసి దిశ SOS కు కాల్ చేసి ఫిర్యాదు చేశారు. బాధితుల ఇంటికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. స్కూల్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ టీచర్ ప్రమోదు ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. బాలిక కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధ్యాపకుడి పై 294 B సెక్షన్ కింద నందికొట్కూరు పోలీసులు కేసు నమోదు చేశారు.



# పార్టీలది ఒకే ఒక మంత్రం.. అది కుటుంబం కోసం

## ప్రతిపక్షాలపై తీవ్రంగా విరుచుకుపడ్డ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

**జయభేరి, న్యూఢిల్లీ :**

రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం సిద్ధమవుతున్న ప్రతిపక్షాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం తీవ్రంగా విరుచుకుపడ్డారు. బెంగళూరులో సమావేశమైన పార్టీలకు ఒకే ఒక మంత్రం ఉందని, అది.. కుటుంబం యొక్క, కుటుంబం ద్వారా, కుటుంబం కోసం అని వివరించారు. అందుకే ప్రజలు 2024లో మళ్లీ ఎన్డీయేను అధికారంలోకి తేవాలని నిర్ణయించుకున్నారన్నారు. ఎన్డీయేకు వ్యతిరేకంగా బెంగళూరులో జరుగుతున్న సమావేశంలో 26 పార్టీలు పాల్గొంటుండగా, న్యూఢిల్లీలో జరిగే ఎన్డీయే పక్షాల సమావేశానికి 38 పార్టీలు హాజరుకాబోతున్నాయని తెలుస్తోంది. అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లోని పోర్టు బ్లెయిర్‌లో వీర్ సావర్కర్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనాన్ని మోదీ మంగళవారం వీడియో కాన్ఫరెన్సింగ్ విధానంలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత దేశ దుఃఖానికి బాధ్యులైన వారు ఇప్పుడు తమ దుకాణాలను తెరిచారని చెప్పారు. ఈ దుకాణాల్లో కులతత్త్వ విషం, విపరీతమైన అవినీతి గ్యారంటీగా దొరుకుతాయన్నారు. ఇప్పుడు ఈ పార్టీలు బెంగళూరులో ఒకే వేదికపైకి వచ్చాయన్నారు. ఈ ప్రతిపక్షాలు ఓ పాట పాడుతున్నాయని, అయితే వాస్తవం వేరొకటి ఉందని



చెప్పారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీలను పరోక్షంగా ప్రస్తావిస్తూ, ‘‘ఇది కట్టర్ అవినీతి సమ్మేళనమని ప్రజలు అంటున్నారు. ఈ సమావేశానికిగల మరొక ప్రత్యేకత ఏమిటంటే, కోట్లాది రూపాయల అవినీతి కేసులో బెయిలు మీద బయట ఉన్నవారిని ఎంతో గౌరవంతో చూస్తున్నారు. మొత్తం కుటుంబ సభ్యులంతా బెయిలు మీద ఉంటే, మరింత ఎక్కువగా గౌరవిస్తున్నారు. ఓ జన సముదాయాన్ని అవమానించినందుకు కోర్టు శిక్షిస్తే, అలా శిక్ష పొందినవారిని గౌరవిస్తున్నారు’’ అని మోదీ చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో పంచాయతీ ఎన్నికలకు ముందు, ఆ తర్వాత జరిగిన హింసాకాండను ప్రస్తావిస్తూ, బెంగళూరు సమావేశంలో పాల్గొన్న ప్రతిపక్ష నేతలను వారిపై వచ్చిన అవినీతి ఆరోపణల గురించి అడిగినపుడు, వారు మౌనంగా ఉన్నారన్నారు. పంచాయతీ ఎన్నికల్లో హింసాత్మక సంఘటనలు జరిగాయని, దీనిపై వీరంతా మౌనాన్ని ఆశ్రయించారని చెప్పారు. తమను కాపాడాలని కాంగ్రెస్, వామపక్షాల కార్యకర్తలు వేడుకున్నప్పటికీ, వారి నేతలు మాత్రం స్వార్థపూరిత రాజకీయాలకోసం వారిని దయనీయ పరిస్థితుల్లో వదిలేశారన్నారు. తమిళనాడులో అవినీతి కేసులు చాలా ఉన్నాయన్నారు. ఈ కేసులు ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయని, నిందితులకు ప్రతిపక్ష నేతలు క్లీన్ చిట్ ఇస్తున్నారని తెలిపారు. బెంగళూరులో జరుగుతున్నది స్వచ్ఛమైన అవినీతి సమావేశమని ఆరోపించారు. ఈ పార్టీలకు అభివృద్ధిపై దృష్టి లేదని, కొన్ని పార్టీలు తమ వంశపారంపర్య వారసత్వ ప్రయోజనాలకే పెద్ద పీట వేస్తున్నాయని, దేశ ప్రయోజనాలు, సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. ప్రజాస్వామిక వ్యవస్థలో వారసత్వ రాజకీయాలకు ప్రతిపక్ష పార్టీలు గుడ్డిగా మద్దతిస్తున్నాయన్నారు. రూ.20 లక్షల కోట్ల అవినీతి గ్యారంటీతో ప్రతిపక్షాలు ఏకమయ్యాయని మండిపడ్డారు. అందరినీ కలుపుకొనిపోతూ, అందరికీ అవకాశాలు లభించే సరికొత్త అభివృద్ధి నమూనాకు తాను కట్టుబడి ఉన్నానని మరోసారి మోదీ తెలిపారు. తన ప్రభుత్వ హయాంలో ఆరోగ్యం, విద్య, మౌలిక సదుపాయాలు, అండమాన్ అండ్ నికోబార్ దీవులు అభివృద్ధి చెందినట్లు చెప్పారు.

# ధాన మంత్రి పదవిపై కాంగ్రెస్ పార్టీకి ఆసక్తి లేదు

## భారత దేశ ఆత్మ, రాజ్యాంగం, లౌకికవాదం, సాంఘిక న్యాయం, ప్రజాస్వామ్యాలను పరిరక్షించడంపై తమ పార్టీ లక్ష్యం.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంచలన వ్యాఖ్యలు

**జయభేరి, బెంగళూరు :**

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఏకమవుతున్న ప్రతిపక్షాలు బెంగళూరులో సోమ, మంగళవారాల్లో విస్తృతంగా చర్చలు జరుపుతున్నాయి. భావ సారూప్యతగల 26 ఎన్డీయేయేతర పార్టీలు ఈ సమావేశాల్లో పాల్గొంటున్నాయి. అటువంటి సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు.మల్లికార్జున ఖర్గే మంగళవారం ప్రతిపక్ష పార్టీల సమావేశంలో మాట్లాడుతూ, ప్రధాన మంత్రి పదవిపై కాంగ్రెస్ పార్టీకి ఆసక్తి లేదని చెప్పారు. భారత దేశ ఆత్మ, రాజ్యాంగం, లౌకికవాదం, సాంఘిక న్యాయం, ప్రజాస్వామ్యాలను పరిరక్షించడంపై మాత్రమే తమ పార్టీకి మక్కువ ఉందన్నారు. రాష్ట్ర స్థాయిలో తమ మధ్య విభేదాలు ఉన్నాయన్నారు. అవి అధిగమించలేనంత పెద్ద విభేదాలు కావని, ప్రజలను కాపాడటం కోసం వాటిని పక్కన పెట్టవచ్చునని చెప్పారు. ప్రజలు ద్రవ్యోల్బణంతో బాధపడుతున్నారన్నారు. నిరుద్యోగంతో బాధ పడుతున్న



యువత కోసం, హక్కుల అణచివేతకు గురవుతున్న పేదలు, దళితులు, గిరిజనులు, మైనారిటీల కోసం వాటిని వదిలిపెట్టవచ్చునని చెప్పారు.
ఈ సమావేశానికి హాజరైన 26 పార్టీలకు తగినంత రాజకీయ బలం ఉందని చెప్పారు. 11 రాష్ట్రాల్లో ఈ పార్టీలు అధికారంలో ఉన్నాయన్నారు. కూటముల ప్రాధాన్యాన్ని వివరించారు. బీజేపీ 2019 లోక్‌సభ ఎన్నికల్లో 303 స్థానాలను దక్కించుకుందని, ఈ స్థానాలను ఆ పార్టీ తనంతట తాను గెలుచుకోలేదని అన్నారు. బీజేపీ తన మిత్ర పక్షాల ఓట్లను పొంది, అధికారంలోకి వచ్చి, ఆ తర్వాత ఆ మిత్ర పక్షాలను వదిలేసిందని చెప్పారు. ఇప్పుడు బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఇతర నేతలు రాష్ట్రాల్లో తిరుగుతూ, పాత మిత్రులతో సత్సంబంధాల కోసం ప్రయత్నిస్తున్నారన్నారు.
ఇదిలావుండగా, ప్రతిపక్షాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం తీవ్రంగా విరుచుకుపడ్డారు.
బెంగళూరులో సమావేశమైన పార్టీలకు ఒకే ఒక మంత్రం ఉందని, అది.. కుటుంబం యొక్క, కుటుంబం ద్వారా, కుటుంబం కోసం అని వివరించారు. అందుకే ప్రజలు 2024లో మళ్లీ ఎన్డీయేను అధికారంలోకి తేవాలని నిర్ణయించుకున్నారన్నారు.

# సీజనల్ వ్యాధులతో తస్మాత్ జాగ్రత్త



**డాక్టర్.స్వేచ్ఛరెడ్డి.**

**యమ్నం పేట్, బస్తి దవాఖాన వైద్యురాలు**

**జయభేరి, మేడిపల్లి :**

వాతావారణంలో మార్పులు రావడంతో చిన్నారులు, వృద్ధులు, ప్రెగ్నెన్సి మహిళలు జాగ్రత్తగా ఉండాలంటు యమ్నం పేట్ బస్తిదవాఖాన వైద్యురాలు డాక్టర్. స్వేచ్ఛరెడ్డి పలు సూచనలు చేశారు.చలి తగలకుండా వెచ్చని ప్రాంతాలలోనె ఉండాలి, గోరువెచ్చని నీటితో స్నానం చెయాలి, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలి, పగలు మోకాళ్ళ వరకు దుస్తులతో కప్పుకోవాలి. లేదా ఎదేని అయిల్ రాసుకోవాలి, దీంతో పగటి పూట సంచరించె డెంగు దోమల నుండి రక్షణ కలుగుతుంది. వీలైనంత వరకు చిన్నారులు,వృద్ధులు, ప్రెగ్నెన్సి మహిళలు వర్షాకాలం అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్ళకపోవడం మంచిది, ప్రభుత్వం ఎంతో హెచ్చించి బస్తి దవాఖానాలలో అన్ని జ్వరాలు, అలానె అన్ని వ్యాది నిర్ధారణ పరిక్షలుకు సంబందించిన పరిక్షలు ఉచితంగా చెస్తున్నారు, కాబట్టి ప్రజలు ఈ అవకాశాన్ని ఉంపయోగించుకోవాలి, అలనె అనేక రకాల మాత్రలు, జ్వరానికి సంబందించి, ప్రెగ్నెన్సికి, బాలింతలకు సంబందించిన మాత్రలు, చిన్నారులకు సంబందించి సిరప్ లు , డ్రాప్స్, షుగర్ వ్యాది గ్రస్తులకు షుగర్ మాత్రలు కూడా బస్తీ దవాఖానాలో ఉచితంగా అందిస్తున్నారు.కావున ప్రజలు జ్వరాలు,డయోరియా బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచనలు చెసారు.

# 14 శాతానికి తగ్గిన పేదరికం

**జయభేరి, న్యూఢిల్లీ :**

దేశంలో పేదరికం తగ్గినట్టు నీతిఆయోగ్ ఓ నివేదికను విడుదల చేసింది. నేషనల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్‌ఏ ప్రోగ్రెసివ్ రివ్యూ 2023పేరుతో విడుదల చేసిన ఆ నివేదికలో కీలకాంశాలను ప్రస్తావించింది. ప్రజల ఆస్తులు, బ్యాంకు ఖాతాలతోపాటు వారికి అందుతున్న విద్య, వైద్యం, పోషకాహారం, శిశు మరణాలు, బడికి వెళ్లే పిల్లలు, పాఠశాలల్లో హాజరు, వంటగ్యాస్ వినియోగం, పారిశుద్ధ్యం, విద్యుత్తు సరఫరా తదితర 12 అంశాలనే కొలమానంగా ఈ నివేదికను రూపొందించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లో ఆ 12 అంశాలను ఆధారంగా చేసుకొని పరిస్థితులను స్టడీ చేసింది. అక్కడి ప్రభుత్వాలు ఇచ్చిన లెక్కలు ఆధారంగా 201516నుంచి 201921 మధ్య పేదరికం భారీగా తగ్గినట్టు చెబుతోంది నీతి ఆయోగ్. అప్పట్లో 24.85 శాతం పేదరికం ఉంటే ఇప్పుడు అది 14.96కి తగ్గినట్టు పేర్కొంది. ఈ రేస్‌లో ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ముందంజలో ఉన్నాయి. నీతి ఆయోగ్ విడుదల చేసిన పేదరికం తగ్గుదల నివేదికలో ఏపీ 13వ స్థానంలో ఉంటే తెలంగాణ 14వ స్థానంలో ఉంది. సగటున చూసుకుంటే మాత్రం ఏపీ 17వ స్థానంలో ఉంటే తెలంగాణ 14వ స్థానంలోనే కొనసాగుతోంది. ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో 5.71 శాతం పేదరికం తగ్గింది. తెలంగాణలో 7.30 శాతం మంది విముక్తి పొందారు.
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాల కారణంగానే ఇది సాధ్యమైందని బీఆర్ఎస్ ప్రభుత్వం చెబుతోంది. 201516లో నిర్వహించిన నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే4తోపాటు 201921లో నిర్వహించిన 5వ సర్వే ఫలితాలను విశ్లేషిస్తూ నివేదికను రూపొందించారు. ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్ రాష్ట్రాల్లో గత ఐదేళ్లలో 13.5 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొంది. ఈ ఘనతను 201621 మధ్య కాలంలో సాధించినట్లు నీతి ఆయోగ్ తెలిపింది. ఈ నివేదిక ప్రకారం దేశంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారి సంఖ్య 201516లో 24.85 శాతం ఉందని తెలిపింది. అలాగే 201921లో 14.96 శాతానికి తగ్గిందని.. ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలను ప్రజలు అందుకునే శక్తిని బట్టి పేదరికాన్ని లెక్కిస్తారు. గ్రామాల్లో పేదరికం 32.59 శాతం నుంచి 19.28 శాతానికి తగ్గిందన్నారు. పట్టణాల్లో 8.65 శాతం నుంచి 5.27కు తగ్గింది. 2030 నాటికి దేశంలో పేదరికాన్ని సగానికి తగ్గించాలన్న లక్ష్యం దిశగా దూసుకెళ్తుందని తెలుస్తోంది.



# వరుణుడి పలకరింపు



**జయభేరి, విశాఖపట్నం :**

ఏపీ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న చిరుజల్లుల రాకతో పలు ప్రాంతాల్లో చల్లని వాతావరణం ఆవహించింది.వచ్చే మూడు రోజులు ఏపీతో పాటు యానంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.దీంతో ఆంధ్ర ప్రదేశ్‌లోని ఉత్తర కోస్తా, యానం ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇక దక్షిణ కోస్తా విషయానికొస్తే బుధవారం కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. ఇక రాయలసీమ విషయానికొస్తే అక్కడ కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# సమస్యాత్మక ప్రాంతాలలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్

## నాటుసారా పై విస్తృతంగా దాడులు

## అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో సోదాలు



**జయభేరి, కర్నూలు :**

అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కర్నూలు సబ్ డివిజన్ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు బృందాలుగా ఏర్పడి మంగళవారం తెల్లవారుజామున కర్నూలు డిఎస్పీ విజయశేఖర్ సమక్షంలో కర్నూలు తాలుకా సిఐ శ్రీరామ్ ఆధ్వర్యంలో పసుపుల గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పసుపుల గ్రామ ప్రజలతో కర్నూలు పట్టణ డిఎస్పీ మాట్లాడుతూ నాటు సారా తయారీ దారుల పై నిరంతర నిఘా ఉంచుతామన్నారు. ఈ దాడులు మరింత ముమ్మరం చేస్తామన్నారు. నాటుసారా తయారీ , విక్రయం దారులు నాటు సారా జోలికి పోకూడదని, ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడులలో 1200 లీటర్ల నాటు సారా ఊటను ధ్వంసం చేశారు. సరైన ధృవ పత్రాలు లేని 16 ద్విచక్ర వాహనాలు, 50 లీటర్ల నాటుసారా ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లో కర్నూలు తాలుకా సిఐ శ్రీరామ్ , ఎస్సైలు బాల నరసింహా, రామకృష్ణ, 50 మంది పోలీసు, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు పాల్గొన్నారు.

# అర్హులైన పట్టాదారులకి ప్రభుత్వ స్థలాలు



**జయభేరి, కౌతాళం :**

గత రెండు వేల ఆరు సంవత్సరంలో ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో 284 లబ్ధిదారులకు ప్రభుత్వ స్థలంలో పట్టాదారులుగా నియమించారు. కానీ వారికి ఏ స్థలం ఎక్కడ ఉందో ఎవరికి చూపించలేకపోయారని ఎరిగేరి గ్రామవస్తులు వాపోయారని కానీ అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు అందే వరకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ తిక్కారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఎరిగేరి గ్రామ వాస్తవ్యులను మరియు కబ్జా అయిన స్థలమును పరిశీలించారు. వారు మాట్లాడుతూ లబ్ధిదారులకే ఈ ప్రభుత్వ స్థలాలను అందించే వరకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. గత 2006 సం హాయంలో ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఇచ్చారని ఇప్పుడు వైసీపీలో అధికారంలో ఉండి అర్హులైన పట్టాదారుల్ని స్థలాలను కబ్జా చేసి సొమ్ము చేసుకోవాలని చూస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని తిక్కరెడ్డి మండిపడ్డారు. ఇది ప్రభుత్వ స్థలమా లేదా అర్హులైన పట్టాదారులుగా లేదా అదికార పక్షంలో ఉండి స్థలాలను కబ్జా చేయాలని చూస్తున్నారా!? నేను ఓపెన్ చాలెంజ్ చేసి చెప్తున్నాను. అని వెంటనే ఎమ్మెల్యే స్పందించి అర్హులైన వారికి పట్టాదారులుగా ప్రభుత్వ స్థలాలు ఇవ్వాలని లేని పక్షంలో ఇక్కడే కూర్చుని అయినా నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప, రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకటపతి రాజు రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు సురేష్‌నాయుడు, మరియు అబ్దుల్ రహిమాన్, రాజ నందు, రాజబాబు, కురు గౌడ్,, లక్కే గోవింద్, శ్రీరాములు, రామలింగ, తదితరులు నిరసన వ్యక్తం చేశారు.

## కామారెడ్డిలో కలకలం రేపుతున్న సూసైడ్ నోట్ , సెల్ఫీ విడియో

**జయభేరి, నిజామాబాద్ :**

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం సింగరాయిపల్లి మాజీ సర్పంచ్ సత్య గౌడ్ అదృశ్యం కలకలం రేపుతోంది. తన చావుకు ఆ నలుగురే కారణం అంటూ తీసిన సెల్ఫీ వీడియోతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు. అదృశ్యమైన సత్య గౌడ్.. గ్రామ సర్పంచ్ భర్త అధికం నర్సాగౌడ్ అనుమానాస్పద మృతి కేసులో అరెస్టై ఇటీవల బెయిలుపై బయటకు వచ్చాడు. తాను గ్రామంలో సిసిరోడ్డు పనులు చేశానని, దాని బిల్లుకు సంబంధించిన చెక్కు వచ్చినా పని చేసినట్టు రుజువు ఏంటి అని ఎంపీఓ సరితా చెక్కు ఇవ్వలేదన్నారు. చెక్కు తనకు రాకుండా గ్రామానికి చెందిన అధికం రాజేందర్ గౌడ్, తోట భూమయ్య, గొల్ల అంజయ్య, ఇసాయిపేట సర్పంచ్ బాలాగౌడ్ కలిసి చెక్కును అధికం నిఖిల్ గౌడ్ రాసుకున్నారని సూసైడ్ నోట్, సెల్ఫీ వీడియోలో పేర్కొన్నాడు.ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సైతం తాను చేసిన పనికి సర్పంచ్ వాళ్లనే డబ్బులు డ్రా చేసుకొమ్మని చెప్పారని సెల్ఫీ వీడియోలో పేర్కొన్నారు. ఇప్పటికే అప్పుల బాధ తాళలేక అర ఎకరం భూమి అమ్ముకున్నానని, ఇప్పుడు డబ్బులు రాకుండా అడ్డుకోవడంతో మనోవేదనకు గురై సూసైడ్ చేసుకుంటానని పేర్కొన్నాడు. తన చావుకు ఆ నలుగురే కారణమని సెల్ఫీ వీడియో తీసుకుని, మొబైల్ ఫోన్, బైకు ఇంటివద్దనే ఉంచి ఆదివారం ఇంటినుంచి వెళ్లిపోయాడని సత్య గౌడ్ కుటుంబ సభ్యులు తెలిపారు. బెయిలుపై వచ్చిన నుంచి కామారెడ్డిలోని రాజీవ్ నగర్ కాలనీలో ఉంటున్నామని తెలిపారు. సత్య గౌడ్ భార్య లింగమణి కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ లో సత్యాగౌడ్ అదృశ్యం అయినట్టు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కామారెడ్డి పట్టణ సీఐ నరేష్ తెలిపారు.

## వరంగల్‌లో వీరంగం సృష్టించిన సైకో..

**జయభేరి, వరంగల్ :**

వరంగల్ లో ఓ సైకో వీరంగం సృష్టించాడు. ఈ విచిత్ర సైకో సంఘటన పుప్పాలగుట్ట ప్రాంతంలో జరిగింది. అతను ఎవరో అక్కడివారికి తెలియదు. కానీ అతడు నేరుగా ఓ ఇంట్లోకి చొరబడ్డాడు. ఇంట్లో ఉన్నవారిపై రాయితో దాడి చేశాడు. దీంతో వారి అరుపులు విన్న స్థానికులు హడలెత్తిపోయారు. ధైర్యం చేసి అతన్ని పట్టుకొని చెట్టుకు కట్టేసి పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే శ్రీనివాస్ అనే వ్యక్తి ఇంట్లోకి ఓ గుర్తు తెలియని వ్యక్తి రెండు సంచులు చేత పట్టుకొని ఇంట్లోకి ప్రవేశించాడు. ఎవరు మీరని ప్రశ్నించడంతో అతడు ఆగ్రహంతో ఇంటి యాజమానిపై రాయితో దాడి చేశాడు. ఇంట్లో వారి అరుపులు విని ఇరుగు పొరుగు వారంతా అక్కడి చేరుకున్నారు. ఎవరు నువ్వని నిలదీయడంతో ఆసీఫ్ అనే మరో వ్యక్తిపై ఆ సైకో దాడికి పాల్పడ్డాడు.అతని మానసిక స్తితి సరిగా లేదనని స్థానికులు గుర్తించారు. చివరికి అతడ్ని పట్టుకుని ఓ స్తంభానికి కట్టేశారు. ఆ తర్వాత పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి వచ్చిన అతడ్ని తీసుకెళ్లారు. అయితే దాదాపు రెండు గంటల పాటు ఆ సైకో సృష్టించిన వీరంగంతో స్తానికులు హడలెత్తిపోయారు. అతను ఎవరు, ఎక్కడి నుంచి వచ్చాడు, ఎందుకు అలా ప్రవర్తిస్తున్నాడు అనే విషయాలపై ఇంకా స్పష్టత లేదు.

## హజ్ యాత్రికులకు ఘన స్వాగతం

**జయభేరి, గన్నవరం :**

41 రోజుల హజ్ యాత్ర ముగించుకొని 175 మంది మంగళశారం నాడు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. వారికి డిప్యూటీ సీఎం అంజాద్ భాషా,ఎమ్మెల్సీ రుహుల్లా, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. జూన్ 7న గన్నవరం విమానాశ్రయం నుండి రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో హజ్ యాత్రకు ముస్లిం సోదరులు వెళ్లారు. హజ్ యాత్రికులు తమ స్వగ్రామాలకు వెళ్లేందుకు ఎయిర్ పోర్ట్ నుండి విజయవాడ ఆర్టీసీ బస్టాండ్,రైల్వే స్టేషన్ లకు బస్సులు ఏర్పాటు చేసారు. డిప్యూటి సీఎం అంజాద్ భాషా మాట్లాడుతూ పవిత్ర హజ్ యాత్ర ముగించుకొని మొదటి విమానం గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంది. 41 రోజులు యాత్ర ముగించుకుని వచ్చిన హజ్ యాత్రికులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వాగతం పలికాం. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ముస్లింల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాం. హజ్ యాత్రలో కలిసిన లక్షల మంది ఇతర రాష్ట్రాల హాజీలు సీఎం జగన్మోహన్ రెడ్డిని అభినందించడం గర్వంగా ఉంది. 80 వేల అదనపు భారం రాష్ట్ర ప్రభుత్వం భరించాడాన్ని అభినందించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి కోసం,రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్ధనలు చేశామని చెప్పడం సంతోషంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం నుండి రానున్న రోజుల్లో మరింత మంది వెళ్లేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

## కామారెడ్డి జిల్లాలో ప్లెక్సీల రగడ

**జయభేరి, నిజామాబాద్ :**

కామారెడ్డి జిల్లాలో ప్లెక్సీల రగడ కొనసాగుతోంది. జిల్లా అధ్యక్షుడు ముజిబుద్దీన్ ఏర్పాటు చేసిన ప్లెక్సీలలో తప్పుడు లెక్కలు ఉన్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తప్పుడు లెక్కలతో ఓ ప్లెక్సీని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేశారు. అయితే దీనిపై పట్ల ఆ గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. ఇక వివరాల్లోకి వెళ్తే.. కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలో ప్రభుత్వ పథకాల పేరిట అధికార పార్టీ బీఆర్ఎస్ ప్లెక్సీనీ ఏర్పాటు చేసింది. ఈ ప్లెక్సీలో గ్రామానికి చెందిన 14 మంది గొల్ల కుర్మలకు 13.25 లక్షల రూయాయల గొర్రెల యూనిట్లు పంపిణీ చేసినట్లు ఆ ప్లెక్సీలో ఉంది. దీంతో తమ గ్రామంలోని గొల్ల కుర్మలు లేకున్నా కూడా ప్లెక్సీని ఏర్పాటు చేయడం పట్ల గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం ఈ ప్లెక్సీకి సంబంధించిన సన్నివేశాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. గత మూడు రోజులుగా కామారెడ్డి నియోజకవర్గంలోని దోమకొండ మండలం గొట్టుముకల గ్రామంలో, భిక్కనూర్ మండలం ర్యాగట్లపల్లిలో, రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలో తప్పుడు లెక్కలతో ప్లెక్సీలు ఏర్పాటు చేయడంతో నియోజకవర్గం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లేని పథకాలను ఉన్నట్లు చూపిస్తున్నారని ముజిబుద్దీన్ పై ధ్వజమెత్తుతున్నారు. ప్రస్తుతం ఈ మూడు గ్రామాలకు సంబంధించిన ప్లెక్సీలు కామారెడ్డి నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారాయి.

## యూ ట్యూబ్ తో కోటి ఆదాయం

**జయభేరి, లక్నో :**

ఉత్తరప్రదేశ్‌లో ఓ యూట్యూబర్ ఇంటిపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఇంట్లో రూ. 24 లక్షల నగదు లభించగా.. స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. యూపీకి చెందిన తస్లీమ్ కొన్నేళ్లుగా యూట్యూబ్ ఛానెల్‌ని రన్ చేస్తున్నాడు. అయితే, యూట్యూబ్ ద్వారా తస్లీమ్ కోటి రూపాయలు సంపాదించాడని అధికారులు గుర్తించారు. ఈ క్రమంలోనే యూట్యూబర్ ఇంటిపై దాడులు చేశారు అధికారులు. అయితే, యూట్యూబర్ చట్ట విరుద్ధమైన మార్గాల డబ్బు సంపాదించాడనే సమాచారం అందిందని, ఆ మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. అయితే, ఈ ఆరోపణలను యూట్యూబర్, అతని కుటుంబ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు.యూపీలోని బరేలీ ప్రాంతానికి చెందిన తస్లీమ్.. షేర్ మార్కెట్‌కు సంబంధించిన అంశాలను వివరిస్తూ 'ట్రేడింగ్ హబ్ 3.0' యూట్యూబ్ ఛాన్‌లో వీడియోలు అప్‌లోడ్ చేసేశాడు. దాని ద్వారా ఆదాయాన్ని సముపార్జించేవాడు. అయితే, ఈ ఆదాయానికి పన్ను కూడా చెల్లిస్తున్నట్లు అతను, అతని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఈ వీడియోల ద్వారా ఇప్పటి వరకు రూ. 1.2 కోట్లకు పైగా ఆదాయం రాగా, రూ. 4 లక్షల మేర పన్నులు చెల్లించినట్లు తెలిపారు. తాము ఎలాంటి తప్పుడు పని చేయలేదని, యూట్యూబ్ ఛానెల్‌ను రన్ చేస్తున్నామని, దాని నుంచే తమకు ఆదాయం వస్తుందని వారు చెబుతున్నారు. ఇది కుట్రపూరితమైన చర్యగా ఆరోపించారు తస్లీమ్ కుటుంబ సభ్యులు.

# ఆశావర్కర్స్ కు పనిభారాన్ని తగ్గించాలి

**జయభేరి, శ్రీకాకుళం :**

ఆశా వర్కర్స్ కు సంబంధం లేని పనులు చేయించడం ఆపాలని, పనిభారం తగ్గించాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.నాగమణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.అమ్మన్నాయుడు ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు డి.ధనలక్ష్మి, జి.అమరావతి డిమాండ్ చేసారు. ఆశావర్కర్స్ కు పనిభారాన్ని తగ్గించాలని, సంబంధం లేని పనులు చేయించరాదని, ఆన్లైన్ వర్క్స్ భారాన్ని తగ్గించాలని, ఆన్లైన్ లేదా రికార్డ్స్ వర్క్స్ ఏదైనా ఒకపని ఒక్కసారి మాత్రమే చేయించాలని, అధికారుల బెదిరింపులు, వేధింపులు ఆపాలని, నాణ్యమైన సెల్ ఫోన్స్, 4జి సిమ్స్ ఇవ్వాలని, మొబైల్ యాప్ లపై శిక్షణ ఇవ్వాలని, ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్స్ వెంటనే అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకాకుళం డిఎం & హెచ్ఒ కార్యాలయం వద్ద రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా వర్షాన్ని, అధికారుల బెదిరింపులు సైతం లెక్కచేయకుండా ఆశావర్కర్స్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లు ధర్నాకు హజరైతే మెమోలు ఇస్తామని అధికారులు బెదిరించడాన్ని తీవ్రంగా ఖండించారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశా వర్కర్లపై పని భారాన్ని పెంచిందని విమర్శించారు. 24 గంటలు చాకిరీ చేయిస్తున్నారని, సిబ్బంది. చేయాల్సిన అనేక రకాల పనులు బెదిరించి వేధించి ఆశాలతో చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. పని చేయని సెల్ ఫోన్స్, 2జి సిమ్స్ ఇచ్చి 14 రకాల యాప్ లను డౌన్లోడ్ చేయాలని, ఉదయం ఈ ఆశా యాప్ లో లాగిన్ అవ్వాలని, సాయంత్రము 6 గంటలకు లాగ్ అవుట్ అవ్వాలని హుకుం జారీ చేస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెట్వర్క్ లేకపోయినా ఫోన్లు పనిచేయకపోయినా ఆశా వర్కర్నే బాధ్యుల్ని చేస్తూ నిందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లు పనిచేయకపోతే సొంత ఫోన్లు కొని పని చేయాలని లేకుంటే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరించడం ప్రభుత్వ దుర్మార్గానికి నిదర్శనమని అన్నారు. ఆన్ లైన్ వర్క్స్ తో పాటు సొంత డబ్బులుతో 26 రకాల రికార్డ్స్ కొని వ్రాయాలని హింసిస్తున్నారని తెలిపారు. విలేజ్ హెల్త్ క్లినిక్, సచివాలయాలలో రోజంతా కూర్చోబెట్టడం, రిజిస్టర్ లో సంతకాలు చేయాలని మిగిలిన సమయంలో ఫీల్డ్ లోకి వెళ్లాలని ఎన్.హెచ్.ఎమ్ నిబంధనలకు భిన్నంగా వ్యవహరిస్తు ఆశాలను తీవ్రమైన ఒత్తిడికి ప్రభుత్వం గురిచేస్తుంది. భోజనానికి సహితం ఇంటికి వెళ్లనీయకుండ ఆశాలతో అడ్డమైన చాకిరీ చేయిస్తున్నారు. ప్రభుత్వ ఒత్తిడికి తట్టుకోలేక ఆశావర్కర్స్ తీవ్ర మానసిక ఆందోళనకు గురై ఈ మధ్యకాలంలో అనేకమంది గుండెపోటుతో అకాల మరణానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. ప్రభుత్వ సెలవులు లేని కారణంగా ఆశావర్కర్ కు ఒకరోజు లేదా ఒక గంట పర్మిషన్ కోసం అధికారులు దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వస్తుంది. సచివాలయాలు, ఉప కేంద్రాలలో ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు



కూర్చోబెట్టడం ఆపాలని, రిజిష్టర్ లో ప్రతిరోజు సంతకాలు చేయటం ఆపాలని, పి.హెచ్.సికి పిలిపించిన ప్రతి సందర్భంలోనూ టిఎ, డిఎ లు ఇవ్వాలని డిమాండ్ వేసారు. ఆశా వర్కర్ లేదా వారి కుటుంబ సభ్యులు అనారోగ్యం పాలైనా అధికారులు పర్మిషన్ ఇవ్వకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. గర్భవతులుగా, బాలింతలుగా వున్న ఆశావర్కర్స్ కూడా సెలవులు ఇవ్వకపోవటం ఈ ప్రభుత్వానికి మాతా శిశు సంక్షేమం పట్ల వున్న చిత్త శుద్ధి తేట తెల్లం అవుతుంది. ప్రభుత్వ సెలవులతో పాటు మెడికల్ లీవ్స్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేసారు. అర్ధంతరంగా ప్రాణాలు పోతున్న ఆశాలకు ప్రభుత్వం ఎలాంటి సహాయం చేయటం లేదు. ఏ కారణం లతో ఆశా వర్కర్స్ మరణించినా 10 లక్షల గ్రుపు ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు. ఆశా వర్కర్స్ కు అధికారుల బెదిరింపులు, వేధింపులు ఆపాలని డిమాండ్ చేసారు. ఆన్లైన్ వర్క్స్ పై శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్స్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఆశా వర్కర్స్ కు గ్రాట్యూటీ ఇవ్వకుండా రిటైర్మెంట్ చేస్తున్నారని గ్రాట్యూటీ ఇవ్వాలని, పెన్షన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేసారు. ధర్నా అనంతరం డిఎం&హెచ్ఒ బి.మినాక్షికి వినతిపత్రం అందజేసారు. ఎన్.సి.డి.సి సర్వే ఆశాలు చేయనవసరం లేదని అధికారులకు ఆదేశాలు ఇస్తామని డిఎం&హెచ్ఒ తెలిపారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వి.రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కె.సూరయ్య ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ నాయుకులు డి.ధనలక్ష్మి, జి.అమరావతి, డి.దమయంతి, జి.పార్వతీ, కె.అన్నపూర్ణ, ఎస్.సుధ, పి.ధనలక్ష్మి, ఎస్.గౌరమ్మ, సి.హెచత.లక్ష్మి, కె.కాంతమ్మ, ఆర్.సుజాత తదితరులు పాల్గొన్నారు.

# 55 రాష్ట్ర ప్రభుత్వం జీడికి మాత్రం ధర కల్పించాలి

**జయభేరి, పలాస :**

రాష్ట్ర ప్రభుత్వం జీడికి మద్దతు ప్రకటించి ఆర్బికేల ద్వారా కొనుగోలు చేయాలని లేకపోతే జులై 28వ తేదీన 24 గంటల జీడి దీక్షలు చేస్తామని రైతు సంఘం రాష్ట్ర హకోర్టులో పూర్వ కార్యదర్శి బి. తులసీదాస్ హెచ్చరించారు. జీడి పంటకు మద్దతు ధర కల్పించాలని రైతు భరోసా కేంద్రాల ద్వారా జీడి పంటను కొనుగోలు చేయాలని జూలై 14 నుండి 17 వరకు ఆంధ్రప్రదేశ్ సంఘం ఆధ్వర్యంలో జీడి గ్రామాల్లో పర్యటించి అనంతరం జీడి రైతు సంఘం శ్రీకాకుళం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ అధ్యక్షతన కాశీబుగ్గ సంత మైదానంలో జరిగిన మహాధర్నా నిర్వహించారు. ధర్నా ప్రారంభించిన కొద్దిసేపటికి వర్షం కురుస్తున్నరు కొనసాగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జీడి యాజమాన్యాలు రైతన్నను తీవ్రంగా దోచుకుంటున్నాయని ఆరోపించారు. 2019 నుంచి అన్ని వస్తువులు ధరలు 100 నుండి 150 శాతం పెరిగితే జీడి పిక్కల ధర 100% తగ్గిందని ఆరోపించారు. జీడిపప్పు ధర ఆకాశాన్ని అంటుతుంటే జీడి పిక్క ధర పాతాళంకి వెళ్ళిపోయిందని విమర్శించారు. రాష్ట్రప్రభుత్వానికి ఈ సమస్య పట్టదా అని ఆయన



ప్రశ్నించారు. స్థానిక మంత్రి సీదిరి అప్పలరాజు, జిల్లా మంత్రులకు, స్పీకర్ ఈ సమస్య పట్టదా అని ప్రశ్నించారు. జీడి రైతాంగానికి గిట్టుబాటు ధర ప్రభుత్వం ప్రకటించే వరకు రైతాంగం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సూర్యనారాయణ,కే.మోహనరావు మాట్లాడుతూ జీడి రైతులు గిట్టుబాటు ధర లేక తీవ్ర దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామాల్లో రైతాంగం అప్పులు చేసి ఆరుగాలం కాపుకాసి పంటలు పండిస్తే వ్యాపారులు గిట్టుబాటు ధర ఇవ్వకుండా దోపిడీ చేస్తున్నారని విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం విత్తనం నుండి విక్రయం వరకు కొనుగోలు చేస్తామని చెప్పి జీడిపంటను ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు 80 కేజీలు జీడి బస్తాకు 16 వేల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వమే ఆర్ బి కే ల ద్వారా కొనుగోలు చేయాలని జీడి పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు జిల్లా కన్వీనర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగుతుందని ఆయన అన్నారు జీడి గిట్టుబాటు దశలవారీగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ మహాధర్నాలో కళాకారులు ఆటపాటలతో ఆహుతుల్ని ఆకట్టుకున్నారు ఈ మహాధర్నాకు సంఘీభావంగా మెట్టూరు ఎంపీటీసీ కొండప్ప సురేఖ, ఇచ్చాపురం జనసేన నాయకులు దాసరి. రాజు, మందస నాయకులు మట్ట.కగేశ్వరరావు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. లక్ష్మీనారాయణ, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.ప్రసాదరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, కార్యదర్శి యన్.గణపతి, రైతు కూలీ సంఘం నాయకులు ఎం.రామారావు, వి.మాధవరావు, టెక్కలి రైతాంగ సాధన సమితి నాయకులు దాసరి. శ్రీరాములు ,రైతు సంఘం నాయకులు సిహెచ్.వెంకటరమణ, జీడి రైతు సంఘ నాయకులు రామారావు,భీమారావు ,వెంకన్న,ఎస్.కాంతారావు,బి.రమాదేవి,కే.వినోద్, వి.రామకృష్ణనాయుడు, కే. హేమారావుచౌదరి,జె ప్రసాద్, మాజీ సర్పంచులు రామకృష్ణ, మహిళా నాయకులు కుసుమ తదితరులు సంఘీభావం తెలియజేశారు.

# రెండ్రోజుల్లో బంగాళాఖాతంలో మరో ఆవర్తనం

## తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వానలు

**జయభేరి, హైదరాబాద్, విశాఖపట్టణం :**

నిన్నటి ఉత్తర జార్ఖండ్, దాని పరిసర ఉత్తర ఛత్తీస్‌గఢ్ ఉత్తర అంతర్గత ఒడిషా వద్ద ఉన్న అల్పపీడనం ఈరోజు బలహీన పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అయితే దీని అనుబంధ ఆవర్తనం ఈ రోజు దక్షిణ జార్ఖండ్, దాని పరిసర ప్రాంతాలలో సముద్ర మట్టానికి సుమరు 7.6 కి.మీ ఎత్తు వరకు విస్తరించి నైరుతి వైపు వాలి ఉంది. సుమారు 20 డిగ్రీల ఉత్తర అక్షాంశం వద్ద సముద్ర మట్టానికి సుమరు 4.5 కి.మి, 7.6 కి.మీ మధ్యలో గాలి వీచ్చిన్నతి కొనసాగుతోంది. రాగల 48 గంటల్లో వాయువ్య బంగాళాఖాతంలో మరొక ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు, రేపు తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు చాలా చోట్ల, ఎల్లుండి అనేక చోట్ల కురిసే అవకాశం ఉంది. ఈరోజు ఉరుములు మెరుపులుతో కూడిన భారీ వర్షాలు, రేపు భారీ వర్షాలు, ఎల్లుండి భారీ నుండి అతి భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ వచ్చే అవకాశం ఉంది.తెలంగాణలోని ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, కామారెడ్డి, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లోని అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.''ఆకాశం పాక్షికంగా మేఘావృతంగా ఉంటుంది. సాయంత్రం లేదా రాత్రి



సమయంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం లేదా చినుకులు పడే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 29 డిగ్రీలు, 23 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు పశ్చిమ దిశ నుంచి గాలి వేగం గంటకు 6 నుంచి 10 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది'' అని వెదర్ బులెటిన్ లో పేర్కొన్నారు. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 29.9 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 23.4 డిగ్రీలుగా నమోదైంది. గాలిలో తేమ 95 శాతంగా నమోదైంది.ఉత్తర కోస్తా, యానాంలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.రాయలసీమలో ఈరోజు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది.''కడప జిల్లాలో మొదలైన వర్షాలు నేరుగా తిరుపతి జిల్లాలోకి విస్తరిస్తోంది. గత కొంత సేపటి వరకు నెల్లూరు జిల్లాలో వర్షాలు పడ్డా ఇప్పుడు ఆ వర్షాలు తిరుపతి నగరంలోకి అలాగే తిరుపతి జిల్లాలోని పలు భాగాల్లోకి విస్తరిస్తోంది. గతంలో చెప్పిన విధంగానే ఈ వర్షాలు ఐదు నిమిషాల వరకు గట్టిగా పడి తగ్గిపోతుంది. తిరుపతి పరిసరాలైన పుత్తూరు, నగరి, అలాగే చిత్తూరు జిల్లాలోని పలు భాగాల్లో అక్కడక్కడ వర్షాలను చూడగలము''''రుతుపవనాలు చురుగ్గా కదలటం వలన సాయంకాలానికి అనంతపురం జిల్లాలోని తూర్పు భాగాల్లో వర్షాలు మొదలైంది. ఈ వర్షాలు కడప, నెల్లూరు జిల్లాల్లోని పలు భాగాల్లోకి మరో రెండు గంటల్లో విస్తరించే అవకాశాలు ప్రస్తుతం కనిపిస్తోంది. కొన్ని భాగాల్లో మాత్రమే ఈ వర్షాలుంటాయి. మరోవైపు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో చినుకులు కొనసాగనున్నాయి'' అని ఏపీ వెదర్ మ్యాన్ తెలిపారు.

# వరల్డ్ కప్ టీమ్‌లో యశస్వి కచ్చితంగా ఉండాల్సిందే: గంగూలీ




వరల్డ్ కప్ టీమ్‌లో యశస్వి కచ్చితంగా ఉండాల్సిందేనని అన్నాడు మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ. ఆడిన తొలి టెస్టులోనే సెంచరీ చేసిన యశస్విపై అతడు ప్రశంసల వర్షం కురిపించాడు. టీమిండియాకు దొరికిన కొత్త ఓపెనింగ్ సెన్సేషన్ యశస్వి జైస్వాల్. తొలి టెస్టులోనే సెంచరీతో చెలరేగాడు. తనలాగే కెరీర్లో తొలి టెస్టులోనే సెంచరీ చేసిన ఈ యశస్విపై మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ప్రశంసలు కురిపిస్తున్నాడు. అతడు కచ్చితంగా వరల్డ్ కప్ జట్టులో ఉండాల్సిందే అని అతడు అనడం విశేషం. టెలిగ్రాఫ్ తో మాట్లాడిన గంగూలీ.. ఈ యువ ప్లేయర్ ను ఆకాశానికెత్తాడు. విదేశీ గడ్డపై ఆడిన తొలి టెస్టులోనే అత్యధిక పరుగులు చేసిన ఆసియా బ్యాటర్ గా 27 ఏళ్ల కిందటి రికార్డును కూడా యశస్వి బ్రేక్ చేసిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ అతడు 171 పరుగులు చేశాడు. ఈ సందర్భంగా దాదా మాట్లడుతూ.. "తొలి టెస్టులోనే సెంచరీ అనేది ఎప్పుడైనా చాలా పెద్ద విషయమే. నేను కూడా చేశాను. అందుకే అది ఎంత స్పెషలో నాకు తెలుసు. టెక్నిక్ విషయంలోనూ అతడు చాలా బాగా కనిపిస్తున్నాడు. జట్టులో లెఫ్ట్ హ్యాండర్ బ్యాటర్ ఉండటం ఎప్పుడూ మంచిదే. అందుకే అతడు వరల్డ్ కప్ జట్టులో కచ్చితంగా ఉండాల్సిందే" అని గంగూలీ స్పష్టం చేశాడు. వరల్డ్ కోసం టీమిండియా సెలక్టర్లు ఇప్పటి నుంచే జట్టు ఎంపిక కోసం ప్రయత్నిస్తున్నారు. దీనిపై కెప్టెన్ రోహిత్, కోచ్ ద్రవిడ్ లతో మాట్లాడటానికి చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వెస్టిండీస్ వెళ్తున్నాడు. ఈ నేపథ్యంలో గంగూలీ కామెంట్స్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ముఖ్యంగా టీమ్ లో ఓపెనింగ్ స్థానం కోసం గట్టి పోటీ నెలకొన్న నేపథ్యంలో ఎవరిని ఎంపిక చేయాలన్నది సెలక్టర్లకు సవాలే. రోహిత్, శుభ్‌మన్ గిల్ సెట్ అయ్యారు. ఇషాన్ రూపంలో మూడో ఓపెనర్ రెడీగా ఉన్నాడు. యశస్వి కూడా పోటీలోకి వచ్చాడు. ఐపీఎల్ 2023లో అద్భుతంగా రాణించిన యశస్వి.. టీమిండియాలోకి వచ్చి తొలి టెస్టులోనే సత్తా చాటాడు. లెఫ్ట్ హ్యాండర్ కావడం కూడా అతనికి కలిసి వచ్చే అవకాశం ఉంది. వరల్డ్ కప్ జట్టులో ఓ మంచి లెఫ్ట్ హ్యాండర్ కోసం సెలక్టర్లు చూస్తున్నారు. అతన్ని వెస్టిండీస్ తో వన్డే జట్టుకు మాత్రం ఎంపిక చేయలేదు. ఆ తర్వాత జరిగే ఏషియన్ గేమ్స్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. వరల్డ్ కప్ టీమ్ రేసులో లేని యంగ్ ప్లేయర్స్ కు ఇందులో చోటు కల్పించారు.


# బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ కు మధ్యంతర బెయిల్

**న్యూఢిల్లీ, జూలై 18, (న్యూస్ పల్స్)**



మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ కు మధ్యంతర బెయిల్ లభించింది. రూ.25,000 వ్యక్తిగత పూచీకత్తుపై రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కోర్టు సమన్లు జారీ చేయడంతో మంగళవారం బ్రిజ్ భూషణ్‌ను హాజరుపరిచారు. అయితే విచారణ ప్రారంభమైన కొద్దిసేపటికే మధ్యంతర బెయిల్ లభించింది. ఈ కేసులో బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్, సహ నిందితుడు వినోద్ తోమర్‌లకు కోర్టు రెండు రోజుల పాటు రిలీఫ్ ఇచ్చింది. జూలై 20న మధ్యాహ్నం 12.30 గంటలకు ఈ కేసుపై విచారించనున్నారు.బ్రిజ్ భూషణ్ తరపున న్యాయవాది ఏపీ సింగ్, రాజీవ్ మోహన్ వాదించగా.. ఢిల్లీ పోలీసుల తరపున అతుల్ శ్రీవాస్తవ వాదించారు. విచారణ సందర్భంగా.. బ్రిజ్ భూషణ్ తరపు న్యాయవాది రాజీవ్ మోహన్ మాట్లాడుతూ.. ఢిల్లీ పోలీసులు అరెస్టు చేయకుండానే ఈ కేసులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారని తెలిపారు. ఏ సెక్షన్‌లోనూ 5 సంవత్సరాల కంటే ఎక్కువ శిక్షపడే నిబంధన లేదని అన్నారు. అంతేకాకుండా ఈరోజే ఛార్జ్ షీట్ పొందుతున్నామని.. ఈ విషయాన్ని లీక్ చేయబోమని, ఇతరులు కూడా జర్నలిస్టులకు లీక్ చేయవద్దని వాదించారు.రెజ్లర్ల ఆరోపణల కేసులో పలుమార్లు బ్రిజ్ భూషణ్ ను పోలీసులు విచారించారు. కానీ విచారణలో ఏం తేలిందన్న అంశాల్ని మాత్రం బహిర్గతం చేయలేదు. ఒకవేళ రెజ్లర్లను వేధించినట్లు నిర్ధారణ జరిగితే.. బ్రిజ్ భూషణ్‌కు ఐదేళ్ల జైలు శిక్షపడే ఛాన్సు ఉంది. ఈ కేసులో ఢిల్లీ పోలీసులు గత నెలలోనే ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. జూలై 6న బ్రిజ్ భూషణ్ సింగ్ హాజరుకావాలని కోర్టు సమన్లు జారీ చేసింది. ఢిల్లీ పోలీసులు బ్రిజ్ భూషణ్ సింగ్‌పై 6 మంది మహిళా రెజ్లర్ల ఆధారంగా అభియోగాలు మోపారు. పోలీసులు బ్రిజ్‌భూషణ్‌పై 354, 354ఎ, 354డి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సహ నిందితుడు వినోద్ తోమర్‌పై ఐపిసి సెక్షన్ 109, 354, 354 (ఎ), 506 కింద అభియోగాలు మోపారు.

# శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి వరద ప్రవాహం



**నిజామాబాద్, జూలై 18, (న్యూస్ పల్స్)**

శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి క్రమంగా వరద ప్రవాహం వస్తోంది. 10 రోజుల్లో 10 టీఎంసీల వరకు నీరు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 30 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇందులో 3 టీఎంసీలు కాళేశ్వరం జలాలు ఉండగా.. మిగిలిన జలాలు ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన వరద ప్రవాహం అని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం పోచంపాడు ప్రాజెక్టుకు ఎగువ నుంచి 23 వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. ముప్కాల్ పంప్ హౌజ్ నుంచి 4300 క్యూసెక్కుల కాళేశ్వరం జలాలను ఎత్తిపోస్తున్నారు. గత రెండ్రోజులుగా 25 వేల క్యూసెక్కుల వరద నీరు రావడం మొదలైంది. ఆదివారం ఉదయం ఎస్సారెస్పీకి 27,538 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. జూన్ నుంచి ఇప్పటి వరకు 2.833 టీఎంసీల నీటిని దిగువకు వదిలారు. తెలంగాణలో వర్షపాతం సగటు దాటకపోయినా మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో గోదావరి వరద రాక ప్రారంభం అయింది. దాదాపు నెల రోజుల ఆలస్యంగా వానలు కురుస్తున్నాయి. వరినాట్లు పడుతున్న సమయంలో ఎత్తిపోతల ద్వారా నీటిని రైతాంగానికి అందిస్తున్నారు.

గోదావరికి రెండ్రోజులుగా వరద పెరిగినట్లే పెరిగి మళ్లీ తగ్గింది. ఆదివారం 10 వేల క్యూసెక్కులకు పడిపోవడంతో ఈ సారి ఎస్సారెస్పీ నిండడం ఆలస్యం అవుతుందని అధికారులు చెబుతున్నారు. ప్రాజెక్టులోకి నీటి రాక విషయంలో గోదావరితో పాటు మంజీరా నదులపైనే ప్రాజెక్టు భవితవ్యం ఆధారపడి ఉంది. మంజీరా నుంచి నీరు వస్తుండడంతో గోదావరికి ప్రవాహం మొదలైనట్లు చెబుతున్నారు. గోదావరి వరద ఉద్ధృతి పెరిగితే కాళేశ్వరం జలాలను రివర్స్ పంపింగ్ ను నిలిపి వేసే అవకాశాలున్నాయి. కానీ, వరద ప్రవాహం ఆశాజనకంగా లేకపోవడంతో ఎత్తిపోయాల్సి వస్తోంది. గోదావరి నదిపై తెలంగాణలో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసింది ఈ ఎస్సారెస్పీ ప్రాజెక్టునే.

అయితే దీన్ని 1963ల నిర్మించారు. అప్పుడు దీన్ని నీటిని నిల్వ చేసి నీటి పారుదలకు మాత్రమే ఉపయోగపడే జలాశయంగా చూశారు. కానీ 1983 తర్వాత ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టును విస్తరించి జల విద్యుత్ ఉత్పాదన కేంద్రంగా అభివృద్ధి చేశారు. అయితే ఈ ప్రాజెక్టు నీటిమట్టం గరిష్ఠ ఎత్తు 1091 అడుగులు కాగా... నీటి నిల్వ సామర్థ్యం 90 శత కోటి ఘనపు అడుగులు. ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు మొత్తం 42 వరద గేట్లు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువ, సరస్వతీ కాలువ, లక్ష్మీ కాలువ, వరద కాల్వ ద్వారా నీరు సరఫరా అవుతుంటుంది. అయితే ప్రాజెక్టు ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు ఈ ప్రాజెక్టు ఎప్పుడూ ఆగస్టులో నిండుతూ వచ్చేది. కానీ ఈ ఏడాది మాత్రం జులై రెండో వారంలోనే భారీ వరద నీరు వచ్చి చేరింది. దీంతో జలాశయం నిండిపోయింది. ఇలా జరగడం ప్రాజెక్టు హిస్టరీలోనే మొదటి సారి. అయితే 2013లో జులై 25న, గతేడాది జులై 22న, ఈసారి జులై 10న గేట్లు ఎత్తారు. వాస్తవానికి పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులు, నిల్వ సామర్థ్యం 90 టీఎంసీలకు చేరువలోకి వచ్చాక గాని మిగులు జలాలను వదలరు. కానీ ఎగువ నుంచి వరద వస్తుండటంతో తొలిసారి ముందస్తుగా గేట్లు ఎత్తాల్సి వచ్చింది.



# మాగుంట రాఘవకు బెయిల్

**న్యూఢిల్లీ, జూలై 18, (న్యూస్ పల్స్)**

ఢిల్లీ లిక్కర్ స్కాంలో మాగుంట రాఘవ్ కు ఢిల్లీ హైకోర్టు నాలుగు వారాల బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్య కారణాలపై మాగుంటకు నాలుగు వారాల పాటు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. రాఘవకు బెయిల్ ఇవ్వడాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వ్యతిరేకించలేదు. గతంలో ఢిల్లీ హైకోర్టు రాఘవకు బెయిల్ ఇవ్వగా దాన్ని వ్యతిరేకిస్తూ ఈడీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ సారి మాత్రం ఈడీ వ్యతిరేకించలేదు. విచారణకు ఎప్పుడు పిలిచినా ఈడీ ముందు హాజరుకావాలని రాఘవను ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. ఢిల్లీ లేదా చెన్నై కార్యాలయాల్లో విచారణకు హాజరుకావచ్చని తెలిపింది. చెన్నై వదిలి వెళ్లవద్దని ఢిల్లీ హైకోర్టు షరతు విధించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఈడీ ఫిబ్రవరి పదో తేదీన మాగుంట రాఘవను అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి జైల్లో ఉన్నారు. సౌత్ గ్రూప్ నుంచి అరబిందో శరత్ చంద్రారెడ్డిని కూడా గతంలో అరెస్ట్ చేశారు. చాలా కాలం జైల్లో ఉన్న తర్వాత భార్య అనారోగ్యం కారణంగా బెయిల్ తెచ్చుకున్నారు. తర్వాత అప్రూవర్ అయ్యారు. మాగుంట కుటుంబం దశాబ్దాలుగా డిస్టిలరీల వ్యాపారంలో ఉన్నారు. అయితే వారిపై ఎప్పుడూ తీవ్రమైన ఆరోపణలు రాలేదు. కానీ ఈ సారి మాత్రం మాగుంట రాఘవరెడ్డి జైలుకెళ్లాల్సి వచ్చింది. సౌత్ గ్రూపులో కేసీఆర్ కుమార్తె, తెలంగాణ ఎమ్మెల్సీ కవిత, వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఆయన కుమారుడు రాఘవ్ మాగుంట, అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్‌చంద్రారెడ్డి లంచాలిచ్చి లిక్కర్ బిజినెస్ సొంతం చేసుకున్నారని ఈడీ చెబుతోంది. సమీర్ మహేంద్రు, అరుణ్‌పిళ్లైకి, శరత్‌చంద్రారెడ్డి, మాగుంట శ్రీనివాసులు రెడ్డికి సన్నిహిత సంబంధాలున్నాయని.. మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడైన రాఘవ్ మాగుంటకు చెందిన జైనాబ్ ట్రైడింగ్, ఖావో గలీకి ఈఎండీ కింద రూ.15 కోట్లు చెల్లించారని ఈడీ చార్జిషీట్లలో పేర్కొంది. మాగుంట ఆగ్రోఫామ్స్ ప్రైవేటు లిమిటెడ్ పేరిట రాఘవ్‌కు కూడా రెండు రిటైల్ జోన్లు ఉన్నాయిని ఈడీ చార్జిషీట్ లో ప్రకటించింది. అయితే అందరూ అరెస్టయ్యారు కానీ కవిత మాత్రం బయటే ఉన్నారు. మాగుంట రాఘవరెడ్డిని వచ్చే ఎన్నికల్లో పోటీ చేయించి ఎంపీగా చూడాలనుకున్నారు మాగుంట శ్రీనివాసులరెడ్డి. ఆయన మాత్రం.... రాజకీయ జీవితం ఆరంభం కాకుండానే ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇరుక్కుని అరెస్టయ్యారు. ఐదు నెలల పాటు జైల్లో గడపాల్సి వచ్చింది.ఢిల్లీ లిక్కర్ స్కాంలో సీఎం కేజ్రీవాల్ ను కూడా సీబీఐ అధికారులు ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం సిసోడియాను అరెస్ట్ చేశారు. లఆయనకు బెయిల్ కూడా లభించడం లేదు. ఇంకా అనేక మంది జైళ్లలోనే ఉన్నారు. బెయిల్ పొందుతున్న వారు తక్కువ.

# ఆంధ్రా యూనివర్సిటీలో లైంగిక వేధింపుల కలకలం

**విశాఖపట్టణం, జూలై 18, (న్యూస్ పల్స్)**

ఆంధ్రా యూనివర్సిటీలో ఓ ప్రొఫెసర్ లైంగిక వేధింపులకు పాల్పడినట్లుగా వస్తున్న ఆరోపణల వ్యవహారంలో అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆంధ్రా యూనివర్సిటీలో హిందీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్ సత్య నారాయణ పై రీసెర్చ్ స్కాలర్ సోనాలి ఘటక్ లైంగిక వేధింపుల ఆరోపణలు చేశారు. జాతీయ మహిళా కమిషన్ కు రీసెర్చ్ స్కాలర్ సోనాలి ఫిర్యాదు చేశారు. ప్రీ టాక్ వైవా కోసం రెండు లక్షలు డిమాండ్ చేశారని, 75 వేలు తీసుకున్నారని, లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఫిర్యాదు లో సోనాలి పేర్కొన్నారు. మిగతా డబ్బు చెల్లించలేదని తన భర్తపై ఎస్ సీ,.ఎస్టీ కేసు పెట్టీ బ్లాక్ మెయిల్ చేశారని సోనాలి ఆరోపించారు. లైంగిక వేధింపులపై ఏయూ రిజిస్ట్రార్, వీసీకు కూడా ఫిర్యాదు చేసినా ... స్పందించ లేదని చెబుతున్నారు. ఆంధ్రా యూనివర్సిటీ హిందీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్ సత్య నారాయణ ఈ ఆరోపణలపై స్పందించారు. స్కాలర్ సోనాలి మా డిపార్ట్మెంట్ లో ఎప్పుడూ అడుగుపెట్టలేదు...ఆ అమ్మాయి ఎవరో మాకు తెలియదని ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ కోటాలో జాయిన్ అయ్యిందని.. ఎన్ రోల్ కూడా కాలేదన్నారు. నా తప్పుంటే... నన్ను సస్పెండ్ చెయ్యండి అని వైస్ చాన్సలర్‌కే చెప్పానని సత్యనారాయణ చెబుతున్నారు. అయితే సోనాలి భర్తపై సత్యనారాయణ తీవ్ర ఆరోపణలు చేశారు. సోనాలి ఎవరో తెలియదన్న సత్యనారాయణ ఆమె భర్త ఉజ్వల్ ఘటక్ యూనివర్సిటీ లో లిక్కర్ వ్యాపారం చేస్తున్నాడని ఆరోపించారు. డిఫెన్స్ లో ఉన్న పరిచయాలతో యూనివర్సిటీ లో లిక్కర్ పంచుతాడని.. వైస్ ఛాన్సలర్ ల కాన్ఫరెన్స్ లో 50 మంది వీసీ లకు మందు బాటిళ్లు పంచానని చెప్పుకుంటాడని సత్యనారాయణ ఆరోపించారు. ఏ అర్హత. లేకున్నా యూనివర్సిటీ లో ఒక నెల రోజులు శానిటరీ డిపార్ట్ మెంట్ కు డీన్ గా చేశాడని ఆరోపించారు. పీహెచ్‌డీ చేస్తున్న విద్యార్థులకు ఏయూ ఉన్నతాధికారులకు మధ్య ఒక బ్రోకర్ ఈ ఘటక్ అని ఆరోపించారు. పది మందిని తీసుకొచ్చి నన్ను బెదిరించి వాళ్ళావిడ పీహెచ్‌డీ పేపర్స్ పై సంతకం పెట్టించుకున్నారన్నారు. భయపడి వీసీ దృష్టికి తీసుకెళితే తనకే సపోర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీలో ప్రొసీజర్ లకు విరుద్ధంగా చాలా వ్యవహారాలు జరుగుతున్నాయ్...యూనివర్సిటీ పెద్దల సపోర్ట్ తో ఉజ్వల్ ఘటక్ దందాలు చేస్తున్నాడని ఆరోపించారు. ఈ అంశంపై గవర్నర్ గారికి కూడా కంప్లైట్ ఇచ్చానని సత్యనారాయణ ప్రకటించారు. యూనివర్సిటీ లో 1400 పీహెచ్డీల వరకూ అడ్మిషన్ లు ఈ మధ్య జరిగాయి . అవన్నీ ఎగ్జిక్యూటవ్ కోటా పేరు చెప్పి డబ్బులు వసూలు చేసినవేనన్నారు. వాటిలో చాలా వరకూ ఈ ఉజ్వల్ ఘటక్ తెచ్చినవేనని.. ఆంధ్రా యూని వర్శిటీ కి ఆదాయం తెస్తాడు అంటూ ఉజ్వల్ ను కొందరు వెనకేసుకు వస్తున్నారని సత్యనారాయణ మండిపడ్డారు.యూనివర్శిటీలో రాజకీయ ప్రమేయం ఎక్కువై పోయిందని ఆరోపించారు. ఆంధ్ర యూనివర్సిటీ లో పీహెచ్డీ లు అమ్మకం ఒక పెద్ద వ్యాపారంగా మారిందన్నారు. పెద్దల నుండి వచ్చే ఒత్తిడుల వల్ల నా పరిస్థితి లో వేరే వారు ఉంటే ఆత్మహత్య చేసుకునేవారని.. ఉజ్వల్ ఘటక్ కు అడ్డు చెప్పినందుకు నాపై అతని భార్య తో లైంగిక ఆరోపణల కేసు పెట్టించారు .ఆ విషయం అతను పోలీసుల ముందు ఒప్పుకున్నాడన్నారు. వెనక్కి తగ్గేదే లేదు...అవసరమైతే...సుప్రీం కోర్ట్ కు వెళ్తానని చెబుతున్నారు. ఈ వ్యవహారం ఇప్పుడు సంచలనాత్మకం అవుతోంది.

# మార్పులతో సిద్ధమౌతున్న ఎన్టీఆర్ విగ్రహం

**ఖమ్మం. జూలై 18, (న్యూస్ పల్స్)**

ఖమ్మం లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు పై వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే..శ్రీ కృష్ణుడు రూపం లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు ను హిందూ, యాదవ సంఘాలు అభ్యంతరం తెలుపుతూ..హై కోర్టు కు వెళ్ళాయి.. హై కోర్టు స్టే ఇచ్చింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్థలం అయిన లకారం ట్యాంక్ బండ్ మధ్యలో ఏర్పాటు చేయాలనుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు నిర్వాహకులు.. లకారం పక్కనే కోటి రూపాయలతో ప్రైవేట్ స్థలం కొనుగోలు చేసి..విగ్రహ ప్రతిష్ఠకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.. ఎన్టీఆర్ విగ్రహం రూపంలో మార్పులు చేశారు.. పిల్లన గ్రోవి, నెమలి పింఛం తొలగించి.. చేతిలో ఖడ్గం ఏర్పాటు చేశారు. ప్రైవేట్ స్థలం లోకి మార్చి..విగ్రహ రూపంలోనూ మార్పులు చేశారు. అక్కడ నిర్మాణ పనులు పూర్తి చేసి విగ్రహ ఆవిష్కరణకు తుది మెరుగులు దిద్దుతున్నారు. వివాదం లేకుండా ఉంటే..మే 28 న జూనియర్ ఎన్టీఆర్ చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించే వారు..వివాదం నెలకొన్న నేపథ్యంలో వాయిదా పడింది.ఇపుడు జూనియర్ ఎన్టీఆర్ చేతుల మీదుగానే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలనీ నిర్వాహకులు నిర్ణయించారు. మంత్రి పువ్వాడ అజయ్..జూనియర్ ఎన్టీఆర్ తో మాట్లాడుతున్నారు..అతను ఇచ్చే సమయాన్ని బట్టి త్వరలోనే గ్రాండ్ గా ఈ కార్యక్రమం నిర్వహించాలని యోచిస్తున్నారు.

# భార్యను కడతేర్చి...

**మెదక్, జూలై 18, (న్యూస్ పల్స్)**

అగ్నిసాక్షిగా ఏడడుగులు నడిచాడు, మూడు ముళ్లు వేసి కడ వరకు తోడుగా ఉంటానని మాటిచ్చాడు. అయితే ఆ వాగ్దానలన్నింటినీ పక్కన పెట్టాడు. చివరికి కాల యముడిగా మారి కట్టుకున్న భార్యనే కడతేర్చాడు. కంటికి రెప్పలా చూసు కోవాల్సిన, భార్యను తనకు ఇష్టం లేదంటూ కడతేర్చి పరారైనాడు భర్త.. సిద్దిపేట మిరుదొడ్డి మండల కేంద్రంలో ఈ దారుణం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.. నిజాంపేట మండలం చల్మెడ గ్రామానికి చెందిన భవానికి.. మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన కనకరాజుకు వివాహం జరిగి ఏడాది గడిచింది. అయితే వివాహం జరిగినప్పటి నుంచి ఇద్దరి మధ్య తరచు గొడవలు జరుగుతూనే ఉన్నాయి. పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయతీలు కూడా అయ్యాయి. ఈ నేపథ్యంలోనే రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న భవాని ముఖంపై దిండు పెట్టి చంపేసి అక్కడి నుండి పరారయ్యాడు కనక రాజు. ఉదయాన్నే భవాని ఎంతకు నిద్ర లేవకపోవడంతో చుట్టుపక్కల వారు గమనించి భవాని ఇంట్లో తొంగిచూడగా శవమై కనిపించడంతో ఆందోళన చెంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు పోలిసులు. నిందింతుడు కనక రాజును కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు.

# గురుకుల పాఠశాలలో వాంతులు విరోచనాలు

**మెదక్ జూలై 18, (న్యూస్ పల్స్)**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరోచనాలతో బాధపడుతున్న స్టూడెంట్స్ ను నారాయణఖేడ్ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు యాజమాన్యం. దీంతో ఆప్రాంతం అంతా రోదనలతో మిన్నంటాయి. కడుపు పట్టుకుని ఏడుస్తూ పిల్లలు కనిపించడంతో తల్లిదండ్రులు తల్లడిల్లారు. యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత జరగుతున్నా యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం అందించలేదని మండిపడ్డారు. ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు ఆ వార్త కూడా కుటుంబ సభ్యులకు సమాచారం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ పాయిజన్ వల్లే అస్వస్థతకు గురయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.గురుకుల పాఠశాల యాజమాన్యంపై నమ్మకంతో తమ పిల్లలను అక్కడ వదిలి వెళితే నాణ్యమైన భోజనం పెట్టకుండా పిల్లలను ఆసుపత్రి పాలు చేశారని కన్నీరు పెట్టుకున్నారు. యాజమాన్యం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని తెలిపారు. పిల్లలు కడుపు నొప్పితో ఏడుస్తూ జీవచ్ఛవంగా పడివున్నారని మనస్సు చలించిపోతుందని కన్నీరుమున్నీరయ్యారు. పిల్లలు అస్వస్థతకు గురైనా సరైన సమాచారం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా యాజమాన్యం నిర్లక్ష్యం వీడి పిల్లలకు సరైన భోజనం పెట్టాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈవిషయమై పోలీసులకు సమాచారం అందించడంతో ఆసుపత్రి వద్దకు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఎటువంటి ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పిల్లలకు సరైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

ప్రభాత జయభేరి

# సినిమా

## గ్రాండ్ గా ప్రారంభం కానున్న జెంటిల్‌మన్ 2 కంపోజింగ్



ప్రముఖ నిర్మాత "జెంటిల్‌మన్" కె.టి. కుంజుమోన్ అనేక బ్లాక్‌బస్టర్ సినిమాల ద్వారా తమిళ చిత్ర పరిశ్రమలో కీలక పాత్ర పోషించారు. 'జెంటిల్‌మన్" సినిమా ద్వారా దర్శకుడు శంకర్‌ని పరిచయం చేసి బ్లాక్‌బస్టర్ హిట్‌ని క్రియేట్ చేశారు. 30 సంవత్సరాల తరువాత "జెంటిల్‌మన్ 2" పార్ట్ 2 ని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ని అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ఎ. గోకుల్ కృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అకాడమీ అవార్డు గ్రహీత సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి సంగీతం సమకూరుస్తున్నారు. కవిపేరరసు లిరిక్ రైటర్ వైరముత్తు సాహిత్యం అందిస్తుండగా అజయన్ విన్సెంట్ సినిమాటోగ్రఫీ, తోట తరణి ఆర్ట్ వర్క్‌స్‌ని పర్యవేక్షిస్తున్నారు.ప్రాజెక్ట్ మెటీరియలైజ్‌లో మొదటి దశగా, కె.టి. కుంజుమోన్ కొచ్చిలోని ప్రపంచ ప్రఖ్యాత బోల్గట్టి ప్యాలెస్ ఐలాండ్‌లో పాటల కంపోజింగ్ సెషన్‌ను నిర్వహించనున్నారు. ఎం.ఎం. కీరవాణి జూలై 19న కవిపేరరసు పాటల రచయిత వైరముత్తుతో కలిసి ఇక్కడికి చేరుకోనున్నారు. ఈ ఇద్దరు దిగ్గజాలు కలసి గతంలో వరుస విజయాలు సాధించారు. కీరవాణి తమిళంలో చేసిన సేవగన్, వనమే ఎల్లై, జాతి మల్లి చిత్రాలలో అనేక విజయవంతమైన పాటలని అందించారు. దర్శకుడు గోకుల్ కృష్ణ ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ కోసం ఈ జీనియస్ బృందంలో చేరుతున్నారు. బ్లాక్ బస్టర్ నిర్మాత కె.టి.కుంజుమోన్ అత్యంత భారీగా ఈ సినిమాని రూపొందిస్తున్నారు.



## 'ప్రాజెక్ట్ కే' దీపికా పదుకొణె

వైజయంతీ మూవీస్ సైన్స్ ఫిక్షన్ 'ప్రాజెక్ట్ కే' నుంచి దీపికా పదుకొణె అఫీషియల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే భారీ సంచలనాల్ని నెలకొల్పి ప్రపంచ వ్యాప్తంగా ఎదురుచూస్తున్న భారతీయ చిత్రంగా నిలిచింది. శాన్ డియాగో కామిక్-కాన్‌లోని ఐకానిక్ హెచ్ హాల్‌లో గ్రాండ్ లాంచ్ అవుతున్న 'ప్రాజెక్ట్ K' లో ఇండస్ట్రీలోని బిగ్గెస్ట్ స్టార్స్ ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె, దిశా పటాని నటిస్తున్నారు. ఈ మల్టీలింగ్వల్ మూవీ గ్రౌండ్ బ్రేకింగ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించే భరోసా ఇస్తూ ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. 'ప్రాజెక్ట్ కె' నుంచి దీపికా పదుకొణె అఫీషియల్ ఫస్ట్ లుక్ అభిమానులను ఆశ్చర్యపరిచింది. సెపియా-టోన్డ్ విజువల్‌లో ఆమె ఇంటెన్స్ ఓరతో ఆకట్టుకుంది. ఈ ఫస్ట్ లుక్ సినిమా కథనంలో ఉన్న రహస్యాలను తెలుసుకోవాలనే ఆసక్తిని వ్యూవర్స్ లో కలిగిస్తుంది. దర్శకుడు నాగ్ అశ్విన్ 'ప్రాజెక్ట్ K'ని అద్భుతంగా రూపొందించి సైన్స్ ఫిక్షన్ గ్రిప్పింగ్ డ్రామాతో కలిసే ప్రపంచానికి ప్రేక్షకులను తీసుకెళ్లారు. భారీ తారాగణం, బ్రెత్ టేకింగ్ విజువల్స్, సరిహద్దులను అధిగమించే స్క్రిప్ట్‌తో రూపొందుతున్న 'ప్రాజెక్ట్ K'.. రిలీజ్ కోసం అత్యధికంగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలిచింది. జనవరి12, 2024న థియేటర్లలో విడుదల కానున్న 'ప్రాజెక్ట్ K' ఇండియన్ సినిమాలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి, సైన్స్ ఫిక్షన్ జోనర్ ని రీడిఫైన్ చేయడానికి సిద్ధంగా ఉంది. అభిమానులు రిలీజ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, దీపికా పదుకొణె అఫీషియల్ ఫస్ట్‌లుక్ వారు ఎదురుచూస్తున్న స్పెల్ బైండింగ్ సినిమాటిక్ యూనివర్స్ లో ఒక అద్భుతమైన గ్లింప్స్ లా ఆకట్టుకుంది.



# పవన్ కళ్యాణ్ గారి గొప్పతనం అదే

## 'బ్రో' నటి ప్రియా ప్రకాష్ వారియర్

పవన్ కళ్యాణ్, సాయిధరమ్ తేజ్ కలయికలో పి. సముద్ర ఖని దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'బ్రో'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమాకి వివేక్ కూచిబొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మాటలమాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందిస్తున్నారు. కేతిక శర్మ, ప్రియా ప్రకాష్ వారియర్ ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ఇతర ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా జూలై 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా విలేకర్లతో ముచ్చటించిన ప్రియా ప్రకాష్ వారియర్, బ్రో సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**'బ్రో' ప్రాజెక్ట్ లోకి మీరు ఎలా వచ్చారు?**

మా అమ్మ సూచనతో నేను అప్పటికే మాతృక వినోదయ సిత్తం చూశాను. సినిమా నాకు చాలా బాగా నచ్చింది. బ్రో కోసం సముద్రఖని గారు ఫోన్ చేసి లుక్ టెస్ట్ కోసం రమ్మన్నారు. ఆ పాత్ర కోసం ఎందరో పేర్లు పరిశీలించి, చివరికి నన్ను ఎంపిక చేశారు సముద్రఖని గారు. నాలాంటి నూతన నటికి ఇంత పెద్ద ప్రాజెక్ట్ లో భాగమయ్యే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉంది. అలాంటి అగ్ర నటులతో ఒకట్రెండు సన్నివేశాల్లో నటించడమే నాలాంటి వారికి గర్వంగా ఉంటుంది.

**పవన్ కళ్యాణ్ గారితో కలిసి పని చేయడం ఎలా ఉంది?**

కెరీర్ ప్రారంభంలోనే పవన్ కళ్యాణ్ గారి లాంటి లెజెండరీ నటుడితో కలిసి నటించే అవకాశం రావడం ఆశీర్వాదంగా భావిస్తున్నాను. సినిమాలో ఆయన కాంబినేషన్ లో నాకు సన్నివేశాలు ఉన్నాయి. ఆయన తన నటనతో మ్యాజిక్ చేస్తారు. ఆయన సెట్ లో అడుగుపెడితేనే ఏదో అనుభూతి **కలుగుతుంది. అది మాటల్లో చెప్పలేము.**

**మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

గత చిత్రాలతో పోలిస్తే ఇందులో కొత్తగా కనిపిస్తాను. ఇందులో నా పాత్ర పేరు వీణ. హోమ్లీ గర్ల్ లాంటి క్యారెక్టర్. నాకు పవన్ కళ్యాణ్ గారు, సాయి ధరమ్ తేజ్ గారి ఇద్దరితోనూ సినిమాలు సన్నివేశాలు ఉంటాయి.

**ఒక్క కన్నుగీటే వీడియోతో నేషనల్ వైడ్ గా పాపులర్ అయ్యారు. ఆ తర్వాత మీ సినిమాల ఎంపికలో తడబాటుకు కారణం?**

నాది సినిమా నేపథ్యమున్న కుటుంబం కాదు. నన్ను సరైన మార్గంలో గైడ్ చేసేవాళ్ళు లేరు. ఆ వీడియో తర్వాత అందరూ రకరకాల సలహాలు ఇవ్వడంతో కొన్ని సరైన నిర్ణయాలు తీసుకోలేకపోయాను. ఇప్పుడు ఈ ప్రయాణంలో ఒక్కొక్కటి నేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నాను. ఇప్పుడు పాత్రలు, సినిమాల ఎంపిక విషయంలో సరైన నిర్ణయం తీసుకోగలుతున్నాను. చిన్నప్పటి నుంచి నాకు గొప్ప నటి కావాలని ఆశ ఉండేది. ఆ దిశగానే నా అడుగులు సాగుతున్నాయి.

**మాతృకతో పోలిస్తే బ్రో లో ఎలాంటి మార్పులు చూడొచ్చు?**

మాతృకతో పోలిస్తే బ్రో సినిమాలో చాలా మార్పులు చేశారు. పవన్ కళ్యాణ్ గారి సినిమా అంటే భారీతనం ఉంటుంది. అందుకుతగ్గట్టుగానే అవసరమైన మార్పులు ఎన్నో చేశారు. కొన్ని ఆసక్తికరమైన కొత్త సన్నివేశాలు చేర్చారు. ముఖ్య పాత్రల నిడివి పెరిగింది.

**పవన్ కళ్యాణ్ గారి నుంచి ఏం నేర్చుకున్నారు?**

పవన్ కళ్యాణ్ గారి కాంబినేషన్ లో నాకు మరీ ఎక్కువ సన్నివేశాలు లేవు. ఆయన చాలా కామ్ గా ఉంటారు. కానీ ఆయన సెట్స్ లో అడుగుపెడితే మాత్రం అందరిలో ఉత్సాహం వస్తుంది. ఆయన ఆస్థాయికి చేరుకున్నా కానీ చాలా జెంటిల్ గా ఉంటారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనేది ఆయన నుంచి నేర్చుకున్నాను.

**తెలుగు, మలయాళ ఎలాంటి వ్యత్యాసం చూశారు?**

తెలుగు సినిమాల బడ్జెట్, మార్కెట్ చాలా పెద్దది. కానీ మలయాళంలో ఎక్కువగా కంటెంట్ ఓరియెంటెడ్ లో చిన్న సినిమాలు చేస్తుంటారు. అయితే ఇప్పుడు తెలుగు, మలయాళం అనే తేడా లేకుండా ఇండియన్ సినిమా అంటున్నారు. మన సినిమాలకు అంతర్జాతీయ గుర్తింపు ఉంది. ఆర్ఆర్ఆర్ కి ఆస్కార్ కూడా వచ్చింది. కాబట్టి ఇప్పుడు భాషతో సంబంధంలేదు.

**సముద్రఖని గారి గురించి?**

సముద్రఖని గారికి ఆయనకి ఏం కావాలో, నటీనటుల నుంచి ఏం రాబట్టుకోవాలో స్పష్టంగా తెలుసు. దర్శకుడిగా, నటుడిగా ఆయనకీ ఎంతో అనుభవం ఉంది. ఆయన సినిమాలో పని చేయడం నిజంగా ఆనందంగా ఉంది.

**కేతిక శర్మ కాంబినేషన్ లో మీ సన్నివేశాలు ఉంటాయా?**

ఆ ఉంటాయి. ప్రధాన తారాగణం అందరితోనూ కాంబినేషన్ సీన్స్ ఉన్నాయి. ఇదొక మంచి కుటుంబ చిత్రం.

**సాయి ధరమ్ తేజ్ గురించి?**

సాయి ధరమ్ తేజ్ సెట్స్ లో చాలా సరదాగా ఉంటాడు. షూటింగ్ సమయంలో మంచి స్నేహితులయ్యాం. కేతిక, రోహిణి గారు, యువ అందరం సెట్స్ లో అందరం సరదాగా మాట్లాడుకునేవాళ్ళం.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీ గురించి?**

మొదటిసారి ఇంత పెద్ద బ్యానర్ లో సినిమా చేశాను. షూటింగ్ సమయంలో ఎంతో సపోర్ట్ చేశారు. నటీనటుల విషయంలో ఎంతో కేర్ తీసుకుంటారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com